www.hamsakalam.com

PRGI TGTEL/26/A3129

# హంస కలం వార్త

సంచలన తెలుగు దినపత్రిక

HAMSAKALAM VARTHA

ఎడిటర్ : వడ్ల మధుసూదన్ చారి




మేడ్చల్ మల్కాజిగిరి | ఆగస్టు 30 ఆదివారం 2026 | సంపుటి : 1 | సంచిక : 102 | పేజీలు : 8 | వెల రూ. 4.00/- | ఎడిటర్ : వడ్ల మధుసూదన్ చారి

MEDCHAL ,MALKAJGIRI | SUNDAY AUGUST 30 2026 | VOL:1 | ISSUE: 102 | PAGES:8 | Rs. 4:00 | EDITOR:VADLA. Madhusudan chary

# ఇంటి గడప దాటని కన్నీళ్లు

**బయటకు చెప్పుకోలేని బాధలు.. లోపల భరించలేని ఒత్తిళ్లు.. చివరకు కుటుంబాలను విషాదంలోకి నెడుతున్న పరిస్థితులు**

**తెలుగు రాష్ట్రాల్లో వరుసగా చోటుచేసుకుంటున్న కుటుంబ విషాదాలు.. సమాజానికి హెచ్చరికగా మారుతున్న సామూహిక ఆత్మహత్యలు**



**కుటుంబంలో కలిగే మనస్తాపాలను పట్టించుకోవాలి**

**ఒత్తిళ్లకు గురైతే మాట్లాడండి.. సహాయం కోరండి**

**మనోబలమే పరిష్కారం.. జీవితమే గొప్ప వరం**

,హైదరాబాద్:ఆగస్టు 29

అప్పులా.. అనారోగ్యమా.. వేధింపులా? కారణం ఏదైనా కావచ్చు. కానీ సమస్య కంటే పరిష్కారం కనిపించకపోవడమే అసలు విషాదం. ఒక కుటుంబం ఒక్కరోజులో కూలిపోదు. ఒక చిన్న సమస్యతో మొదలైన ఇబ్బంది.. ఆర్థిక ఒత్తిడి, అప్పులు, అనారోగ్యం, కుటుంబ కలహాలు, వేధింపులు.. ఇలా ఒక్కొక్కటిగా పేరుకుపోతాయి. మాటలు తగ్గుతాయి. మనసుల మధ్య దూరం పెరుగుతుంది. బయటకు అంతా బాగానే కనిపించినా.. ఇంటి గడప దాటని కన్నీళ్లు లోపలే పేరుకుపోతుంటాయి. చివరకు 'ఇక మార్గం లేదు' అనే నిస్సహాయత మనసును కమ్మేస్తుంది. అసలు ప్రమాదం మొదలయ్యేది అక్కడే. ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో చోటుచేసుకున్న వరుస కుటుంబ విషాదాలు సమాజాన్ని కలచివేస్తున్నాయి. గోదావరి ప్రాంతంలో పంచాయతీరాజ్ ఏఈ నూకరాజు కుటుంబానికి సంబంధించిన విషాద ఘటనపై పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు

(మిగతా 2వ పేజీలో..)

## తుమ్మిడిహట్టి బ్యారేజీ: మహారాష్ట్ర అంగీకారమే లక్ష్యమన్న మంత్రి ఉత్తమ్

**ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పునరుద్ధరణపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి**

**తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర అనుమతే లక్ష్యం**

**భారీ లిఫ్టులు లేకుండా గ్రావిటీ ద్వారా 80 టీఎంసీల తరలింపునకు ప్లాన్**

**సెప్టెంబర్ 1న కేంద్ర జలశక్తి శాఖ ఆధ్వర్యంలో ఇరు రాష్ట్రాల చర్చలు**

ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పునరుద్ధరణ దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ప్రాణహిత నదిపై తుమ్మిడిహట్టి వద్ద నిర్దేశిత ఎత్తుతో బ్యారేజీ నిర్మాణానికి సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వ అంగీకారం పొందడమే




## నేడు నుంచి సెప్టెంబర్ 1 వరకు ప్రధాని మోదీ విదేశీ పర్యటన

హైదరాబాద్:ఆగస్టు 29



నేడు నుంచి సెప్టెంబర్ 1 వరకు ప్రధాని మోదీ విదేశీ పర్యటన ప్రధాని నరేంద్ర మోదీ ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 1 వరకు విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయెవ్ ఆహ్వానం మేరకు ఆగస్టు 29, 30 తేదీల్లో మోదీ తాష్కెంట్‌లో ద్వైపాక్షిక

(మిగతా 2వ పేజీలో..)

## ఓటర్ల తొలగింపుపై సీఈసీకి సీఎం రేవంత్ రెడ్డి లేఖ: గడువు 4 వారాలు పొడిగించాలని విజ్ఞప్తి

**తెలంగాణలో 92.86 లక్షల ఓట్లు పోయాయన్న రేవంత్ రెడ్డి**

**అర్హులైన వారు ఓటు కోల్పోకుండా సమగ్ర పరిశీలన జరపాలని విన్నపం**

**ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు భద్రతను కల్పించాలన్న సీఎం**

తెలంగాణలో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (SIR) ప్రక్రియపై కేంద్ర ఎన్నికల కమిషనర్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ రాశారు. ఈ సవరణ ప్రక్రియలో

(మిగతా 2వ పేజీలో..)



## సంజీవని ప్రాజెక్టు తదుపరి స్థాయి ఆరోగ్య విప్లవం



**మారుమూల ప్రాంతాల్లోనూ చెంతకే వైద్యం**

**రూ.250 కోట్లతో గిరిజన ఆరోగ్య మిషన్**

**ఆదివాసీల అభివృద్ధికి ఐదు సూత్రాలు అమలు**

**గత పాలనలో బలవంతపు మత మార్పిడులు**

**జే బ్రాండ్ల మద్యంతో ఆరోగ్యం నాశనం చేశారు**

**గ్రూప్-1 అభ్యర్థుల జీవితాలతో ఆడుకున్నారు**

**ఏకగ్రీవాలపై అధికారంలో ఒక మాట...ఇప్పుడొక మాట**

**31న వెలిగొండకు కృష్ణాజలాలు...సెప్టెంబర్ 2న అనకాపల్లికి గోదావరి జలాలు**

**అరకు నియోజకర్గం గన్నెలలో సంజీవని కార్యక్రమంలో సీఎం చంద్రబాబు**

(మిగతా 6వ పేజీలో..)

హంస కలం వార్త

## నేడు నుంచి సెప్టెంబర్ 1 వరకు ప్రధాని మోదీ విదేశీ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

పర్యటన చేపట్టనున్నారు. ఈ సందర్భంగా భారత్-ఉజ్బెకిస్తాన్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై ఇరు దేశాల నేతలు చర్చించనున్నారు. ముఖ్యంగా వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ రంగాల్లో సహకారంతో పాటు డిజిటల్ కనెక్టివిటీ, ఇంధనం, విద్య వంటి కీలక అంశాలపై చర్చలు జరిగే అవకాశం ఉంది.

## వేములవాడ రాజన్నను దర్శించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్

రాజన్న జిల్లా:ఆగస్టు 29



కొత్త కొండ వీరభద్ర స్వామి వారి నక్షత్రమాల ధరించిన అనంతరం వేములవాడలోని భీమేశ్వర స్వామి, వారిని తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దర్శించుకున్నారు. శనివారం భీమేశ్వర ఆలయానికి చేరుకుని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని తెలంగాణలో పాడి పంటలు సమృద్ధిగా పండాలని వారు స్వామివారిని కోరినట్లు వారు తెలిపారు.

## తుమ్మిడిహట్టి బ్యారేజీ: మహారాష్ట్ర అంగీకారమే లక్ష్యమన్న మంత్రి ఉత్తమ్

(మొదటి పేజీ తరువాయి)

తమ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుపై సెప్టెంబర్ 1న కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అంతర్రాష్ట్ర చర్చల నేపథ్యంలో, ఆయన సచివాలయంలో ఉన్నత స్థాయి సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు.తుమ్మిడిహట్టి వద్ద 152 మీటర్ల ఎత్తులో బ్యారేజీని నిర్మిస్తే, ఎలాంటి భారీ లిఫ్టుల అవసరం లేకుండానే సుమారు 80 టీఎంసీల ప్రాణహిత జలాలను గ్రావిటీ ద్వారా సహజ సిద్ధంగా సుందిళ్ల బ్యారేజీకి తరలించవచ్చని మంత్రి వివరించారు. ఈ సమావేశంలో అధికారులు ప్రాజెక్టుకు సంబంధించిన సాంకేతిక, చట్టపరమైన అంశాలపై సమగ్రంగా చర్చించారు. బ్యారేజీ నిర్మాణం వల్ల చేకూరే ప్రయోజనాలు, మహారాష్ట్రలో ముంపు ప్రభావం, గ్రావిటీ ద్వారా నీటి తరలింపునకు ఉన్న సాధ్యాసాధ్యాలపై విస్తృతంగా సమీక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం నిరంతరం జరిపిన సంప్రదింపుల ఫలితంగానే, కేంద్రం చొరవతో ఇరు రాష్ట్రాల మధ్య అధికారిక చర్చలు ప్రారంభం కావడం ఒక సానుకూల పరిణామమని మంత్రి పేర్కొన్నారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

## తెలంగాణలో సెప్టెంబర్ 8, 9 తేదీల్లో టీచర్లకు ప్రత్యేక టెట్

తెలంగాణలో ఇన్-సర్వీస్ ఉపాధ్యాయుల కోసం నిర్వహించే ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) షెడ్యూల్‌ను పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. 2026 విద్యా సంవత్సరానికి గాను సెప్టెంబర్ 8, 9 తేదీల్లో ఈ పరీక్షలను ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రత్యేక టెట్ కోసం రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 24,983 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. పరీక్షలను ప్రతిరోజూ మూడు షిఫ్టుల్లో నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఉదయం 9:00 గంటల నుంచి 11:30 వరకు, మధ్యాహ్నం 2:00 గంటల నుంచి 4:30 వరకు వివిధ సెషన్లలో పరీక్షలు జరుగుతాయి. సెప్టెంబర్ 8న పేపర్-1, పేపర్-2 (తెలుగు, ఇంగ్లీష్ మీడియం) పరీక్షలు నిర్వహిస్తారు. సెప్టెంబర్ 9వ తేదీన మిగిలిన మాధ్యమాలకు సంబంధించిన పేపర్-2 పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రభుత్వ, సంబంధిత పాఠశాలల్లో పనిచేస్తూ, ఇప్పటికీ నిర్దేశిత అర్హత ప్రమాణాలను సాధించని ఉపాధ్యాయుల కోసమే ఈ ప్రత్యేక టెట్‌ను నిర్వహిస్తున్నారు. హాల్ టికెట్లు, ఇతర పూర్తి వివరాల కోసం అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ schooledu.telangana.gov.in సందర్శించాలని విద్యాశాఖ సూచించింది.




# ఇంటి గడప దాటని కన్నీళ్లు

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నారు. వేధింపులు, ఆర్థిక లావాదేవీలు,కుటుంబ అంశాలపై విచారణ కొనసాగుతోంది. ఈ ఘటనకు సంబంధించిన అసలు కారణాలు దర్యాప్తు, న్యాయ ప్రక్రియలోనే తేలాలి.శ్రీశైలంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు మృతి చెందిన ఘటన.. విశాఖలో కుటుంబం మొత్తం ఆత్మహత్యకు పాల్పడిన విషాదం.. ఇలా వరుస ఘటనలు వెలుగుచూస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. ఒక్కో ఘటన వెనుక ఒక్కో కారణం ఉండొచ్చు. కానీ అన్ని ఘటనల్లోనూ ఒక సామాజిక ప్రశ్న మాత్రం మన ముందుకొస్తోంది.

ఒక మనిషి తన సమస్యతో ఒంటరిగా మిగిలిపోయే పరిస్థితి ఎందుకు వస్తోంది?

అప్పు పెద్దదై ఉండొచ్చు.. ప్రాణం కంటే కాదుఅప్పు కావచ్చు.. వ్యాపార నష్టం కావచ్చు.. అనారోగ్యం కావచ్చు.. కుటుంబ కలహం కావచ్చు.. సమస్య ఎంత పెద్దదైనా మనిషి ప్రాణం కంటే విలువైనది కాదు.అప్పు తీర్చేందుకు సమయం ఉంటుంది. నష్టాన్ని పూడ్చుకునేందుకు మరో అవకాశం ఉంటుంది. కుటుంబ సమస్యను పరిష్కరించేందుకు మార్గాలు వెతకవచ్చు. చట్టపరమైన సమస్యకు న్యాయ సహాయం పొందవచ్చు. అనారోగ్యానికి చికిత్స తీసుకోవచ్చు.కానీ ప్రాణం పోయిన తర్వాత మాత్రం మరో అవకాశం ఉండదు. అందుకే కష్టాల్లో ఉన్న వ్యక్తిని ముందుగా నిలబెట్టాలి. 'ఎందుకు ఇలా చేశావు?' అని ప్రశ్నించే ముందు.. 'నీకు నేనున్నాను' అనే భరోసా ఇవ్వాలి.

అసలు ప్రమాదం.. ఒంటరితనం

కుటుంబ విషాదాలకు కారణాలు వేర్వేరైనా.. వాటిని మరింత తీవ్రం చేసేది ఒంటరితనం.'ఎవరికి చెప్పాలి? ఏం అనుకుంటారు? పరువు పోతుంది.. నా సమస్యను ఎవరూ అర్థం చేసుకోరు' అనే ఆలోచనలు మనిషిని తనలోకే బంధిస్తాయి. బాధను బయటపెట్టకుండా లోపలే దాచుకోవడం సమస్యను పరిష్కరించదు. దాన్ని మరింత భారంగా మారుస్తుంది.అందుకే కుటుంబంలో సంభాషణకు చోటుండాలి. సమస్య వచ్చినప్పుడు నిందలు కాదు.. వినే మనసు ఉండాలి. 'నీ సమస్య నీదే' అనే మాటకు బదులు.. 'ఇది మన సమస్య.. కలిసి పరిష్కరించుకుందాం' అనే భరోసా వినిపించాలి.చాలాసార్లు పరిష్కారం వెంటనే దొరకకపోవచ్చు. కానీ ఒక మనిషి తన సమస్యను చెప్పుకోగలిగే వ్యక్తి ఉన్నాడనే నమ్మకం మాత్రం అతడిని ఆ చివరి నిర్ణయం నుంచి వెనక్కి తీసుకురాగలదు.

పిల్లల తప్పేమిటి?

కుటుంబ విషాదాల్లో అత్యంత హృదయవిదారకమైన కోణం పిల్లల భవిష్యత్తు.పెద్దలు ఎదుర్కొన్న అప్పులు, ఆస్తి వివాదాలు, ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాల్లో పిల్లలకు ఎలాంటి పాత్ర ఉండదు. అయినా కొన్నిసార్లు వారి జీవితాలే ఛిద్రమవుతున్నాయి.తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు డబ్బుతో ఏ పరిహారం సరిపోతుంది? వారి బాల్యాన్ని తిరిగి ఎవరు తీసుకొస్తారు? తల్లిదండ్రుల ప్రేమకు ప్రత్యామ్నాయం ఏమిటి?ఈ ప్రశ్నలకు సమాధానం లేదు.అందుకే పెద్దల సమస్యలకు పిల్లల భవిష్యత్తు బలి కాకూడదు. ఎంతటి సంక్షోభం ఎదురైనా.. పిల్లల ప్రాణ భద్రత, భవిష్యత్తు ముందుగా గుర్తుకు రావాలి.సహాయం అడగడం బలహీనత కాదుమానసిక ఒత్తిడి గురించి మాట్లాడటానికి ఇప్పటికీ చాలామంది వెనుకాడుతున్నారు. బాధను చెప్పుకోవడం బలహీనతగా భావిస్తున్నారు. నిజానికి అది బలహీనత కాదు.. సమస్యను ఎదుర్కొనే ధైర్యం.ఆర్థిక సమస్యకు నిపుణుల సలహా తీసుకోవచ్చు. చట్టపరమైన సమస్యకు న్యాయ సహాయం పొందవచ్చు. కుటుంబ కలహాలకు కౌన్సెలింగ్ తీసుకోవచ్చు. మానసిక ఒత్తిడి ఎక్కువైతే వైద్య నిపుణులను సంప్రదించవచ్చు.సమస్యను దాచుకోవడం పరిష్కారం కాదు. దానిపై మాట్లాడటం.. సహాయం కోరటం.. పరిష్కారం వైపు తొలి అడుగు.

చావు కాదు.. మరో అవకాశం

జీవితంలో సమస్యలు తప్పవు. కానీ ఏ సమస్యా శాశ్వతం కాదు.ఈరోజు మూసుకుపోయిన దారి రేపు తెరుచుకోవచ్చు. ఈరోజు కనిపించని పరిష్కారం రేపు కనిపించవచ్చు. ప్రాణం ఉంటే మరో ప్రయత్నం చేయవచ్చు. ఓటమి నుంచి బయటపడవచ్చు. అప్పుల నుంచి కోలుకోవచ్చు. సంబంధాలను చక్కదిద్దుకోవచ్చు.అందుకే బాధలో ఉన్న ప్రతి ఒక్కరికీ ఒక విషయం స్పష్టంగా చేరాలి.బాధను దాచుకోవద్దు.. పంచుకోండి.ఒంటరిగా మోసుకోవద్దు.. సహాయం అడగండి.

సమస్య నుంచి పారిపోవద్దు.. పరిష్కారం వెతకండి.చావును కాదు.. మరో అవకాశాన్ని ఎంచుకోండి.

చివరికి మనల్ని మనం ప్రశ్నించుకోవాల్సిన ప్రశ్న ఒక్కటే..'వాళ్లు కష్టాల్లో ఉన్నప్పుడు.. మనం ఎక్కడ ఉన్నాం?'ఒక కుటుంబం ఒక్కరోజులో కూలిపోదు. దాని వెనుక రోజుల తరబడి పేరుకుపోయిన బాధ ఉంటుంది. చెప్పుకోలేని ఆవేదన ఉంటుంది. ఎవరికీ కనిపించని ఒత్తిడి ఉంటుంది.ఆ మౌనాన్ని మనం ముందే గుర్తించగలిగితే.. బహుశా ఒక విషాదాన్ని ఆపగలిగేవాళ్లం.అందుకే మన చుట్టూ ఉన్నవారిని గమనిద్దాం. వారి మాటల్లోని బాధను వినే ప్రయత్నం చేద్దాం. ప్రవర్తనలో వచ్చే మార్పులను నిర్లక్ష్యం చేయొద్దు. సమస్య మనకు చిన్నదిగా కనిపించినా.. దాన్ని ఎదుర్కొంటున్న వ్యక్తికి అది కొండంత భారంగా ఉండొచ్చు. అవసరమైనప్పుడు ఓ మాట చెప్పడం.. ఓ చేయి అందించడం.. సరైన సహాయం అందేలా చూడటం.. ఇవన్నీ మనిషిగా మన బాధ్యతలు.ఒక ప్రాణాన్ని కాపాడటం అంటే కేవలం ఒక వ్యక్తిని కాపాడటం కాదు. ఒక కుటుంబాన్ని నిలబెట్టడం. ఒక కుటుంబాన్ని నిలబెట్టడం అంటే.. ఒక చిన్నారి భవిష్యత్తును కాపాడటం.అందుకే ఈరోజు మన చుట్టూ ఉన్న ఒక్కరినైనా అడుగుదాం..

'నువ్వు బాగున్నావా?'

ఆ ప్రశ్నకు సమాధానం వెంటనే రాకపోవచ్చు. కానీ ఆ ప్రశ్నలో ఒక భరోసా ఉంటుంది.'నీ బాధ నాకు కనిపిస్తోంది.. నువ్వు ఒంటరివి కాదు' అనే భరోసా.విషాదం జరిగిన తర్వాత కారణాలు వెతకడం కంటే.. విషాదం జరగకముందే మనిషిని గుర్తించడం ముఖ్యం.ఎందుకంటే కొన్నిసార్లు ఒక కుటుంబాన్ని కాపాడటానికి పెద్ద పరిష్కారం అవసరం లేదు.మనస్ఫూర్తిగా పలికే ఒక్క మాట చాలు..'నేనున్నాను' అనే ఒక్క భరోసా చాలు.సమాజం మరింత సున్నితంగా మారాల్సిన సమయం ఇది.మన చుట్టూ ఉన్న మనుషులను గమనిద్దాం.. వారి మౌనాన్ని విందాం.. అవసరమైనప్పుడు అండగా నిలుద్దాం.ఒక విషాదం వార్తగా మారకముందే..ఒక జీవితానికి చేయూతగా మారుదాం.

## ఓటర్ల తొలగింపుపై సీఈసీకి సీఎం రేవంత్ రెడ్డి లేఖ: గడువు 4 వారాలు పొడిగించాలని విజ్ఞప్తి

(మొదటి పేజీ తరువాయి)

భాగంగా ఏకంగా 92.86 లక్షల ఓట్ల తొలగింపుకు సంబంధించిన నోటీసులు, పరిశీలనలు వెలువడటంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన పౌరులెవరూ ఓటు హక్కు కోల్పోకుండా చూసేందుకు సమగ్ర పరిశీలన అత్యవసరమని కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లారు.ప్రస్తుతం నిర్ణయించిన గడువులోగా నోటీసులకు స్పందించడం, అభ్యంతరాలు నమోదు చేయడం, అవసరమైన ఆధార పత్రాలను సమర్పించడం సాధారణ పౌరులకు సవాలుగా మారిందని సీఎం పేర్కొన్నారు. ముఖ్యంగా ఉపాధి కోసం తాత్కాలికంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వలస కూలీలు, రోజువారీ కూలీలు తమ ఓటు హక్కును నిరూపించుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో ఓటర్ల నుంచి క్లెయిమ్‌లు, అభ్యంతరాలు స్వీకరించే సమయాన్ని మరో నాలుగు వారాల పాటు పొడిగించాలని లేఖలో స్పష్టంగా కోరారు. దీంతో పాటు, అత్యధికంగా ఓటర్ల సంఖ్య ఉన్న హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లాల్లో పరిశీలన ప్రక్రియ వేగంగా, పారదర్శకంగా సాగేందుకు అదనపు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లను (ERO\T) తక్షణమే నియమించాలని సూచించారు. గ్రామసభలు, పురపాలక వార్డుల్లో ఓటర్ల జాబితాను బిగ్గరగా చదివి వినిపించాలని, పట్టణ ప్రాంతాల్లో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసి ఎస్ఐఆర్ ప్రక్రియను వికేంద్రీకరించడం ద్వారా ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.



# బొటానికల్ గార్డెన్--మసీద్‌బండ రోడ్డు విస్తరణ పనులకు వేగం పెంచాలి



ఆగస్టు 29 ( హంస కలంవార్త)

ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి: పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని బొటానికల్ గార్డెన్ నుంచి మసీద్‌బండ వరకు సుమారు రూ.1 కోటి అంచనా వ్యయంతో చేపడుతున్న నూతన రోడ్డు విస్తరణ పనులను పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. సిఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పనుల పురోగతిని పరిశీలించారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నిత్యం పెరుగుతున్న వాహనాల రద్దీ కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ట్రాఫిక్ సమస్యల నుంచి ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు ప్రత్యామ్నాయ రహదారుల అభివృద్ధి, రోడ్ల విస్తరణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు.బొటానికల్ గార్డెన్--మసీద్‌బండ మార్గం నిత్యం వేలాది వాహనాలతో రద్దీగా ఉంటోందని, ఈ మార్గంలో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు, వివిధ పనుల నిమిత్తం ప్రయాణించే ప్రజలు తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గాంధీ పేర్కొన్నారు. రోడ్డు విస్తరణ పూర్తయితే ఈ మార్గంలో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గి ప్రజలకు ఎంతో ఉపశమనం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రజల ట్రాఫిక్ కష్టాలను దృష్టిలో పెట్టుకుని రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా వేగం పెంచాలని సూచించారు. టౌన్ ప్లానింగ్, సిఎంసి ఇంజనీరింగ్ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి పనులను నాణ్యతతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని గాంధీ సూచించారు.ట్రాఫిక్ రహిత ప్రయాణానికి అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని, ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎంసి ఇంజనీరింగ్ విభాగం డి ఈ ఆనంద్, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, చాంద్ పాషా, భూపేశ్వర్, భాస్కర్ రెడ్డి, బాలకృష్ణతో పాటు పలువురు కాలనీ వాసులు, అధికారులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ 420 హామీలు, బూటకపు 6 గ్యారంటీలపై ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్ పోరాటం

( ఆగస్టు 29- హంస కలంవార్త )

సెప్టెంబర్ 2 నుంచి డివిజన్ స్థాయి ప్రజా సమావేశాలు: బీఆర్ఎస్ కూకట్‌పల్లి కోఆర్డినేటర్ రెడ్డి సతీష్ అరోరాకూకట్‌పల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలు, 6 గ్యారంటీల అమలులో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాక్షేత్రంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేయనున్నట్లు బీఆర్ఎస్ కూకట్‌పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ రెడ్డి సతీష్ అరోరా తెలిపారు. ఇందులో భాగంగా డివిజన్ స్థాయిలో సమావేశాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యపరచనున్నట్లు వెల్లడించారు.వచ్చే సెప్టెంబర్ 2వ తేదీ నుంచి డివిజన్ స్థాయి ప్రజా సమావేశాలు ప్రారంభం కానున్నాయని ఆయన తెలిపారు. ఈ సమావేశాలకు కూకట్‌పల్లి హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని చెప్పారు. ఆయా డివిజన్లలో మాజీ కార్పొరేటర్ల ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

డివిజన్‌ల వారీగా సమావేశాల షెడ్యూల్

సెప్టెంబర్ 2: బోయినపల్లి డివిజన్

సెప్టెంబర్ 4: బాలానగర్ డివిజన్

సెప్టెంబర్ 5: బేగంపేట డివిజన్

సెప్టెంబర్ 6: ఫతేనగర్ డివిజన్

సెప్టెంబర్ 7: మూసాపేట్ డివిజన్

సెప్టెంబర్ 8: అల్లాపూర్ డివిజన్



సెప్టెంబర్ 9: బాలాజీనగర్, కేపీహెచ్‌బీ డివిజన్లు సంయుక్తంగా

సెప్టెంబర్ 10: కూకట్‌పల్లి డివిజన్

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై ప్రజలకు వాస్తవ పరిస్థితులను వివరించేందుకు డివిజన్ స్థాయిలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సతీష్ అరోరా తెలిపారు. కాంగ్రెస్ బూటకపు హామీలపై ఇంటింటికీ 'బాకీ కార్డులు' చేరేలా కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టి ప్రజలను చైతన్యవంతులను చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటుందని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగడుతూ పోరాటాన్ని కొనసాగిస్తామని సతీష్ అరోరా స్పష్టం చేశారు.

# కస్టమర్ల ఆదరణే వ్యాపార విజయానికి అసలైన రహస్యం

( ఆగస్టు 29- హంస కలంవార్త )

నాణ్యమైన సేవలు.. అందుబాటు ధరలతో ప్రజల మన్ననలు పొందాలి: టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ కస్టమర్ల ఆదరణ పొందడంలోనే వ్యాపార విజయ రహస్యం దాగి ఉంటుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ అన్నారు.మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ తనయ డాక్టర్ సరిత నిజాంపేట రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన "ది స్కిన్ ఎట్లియర్" క్లినిక్‌ను శనివారం ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. వ్యాపార రంగంలో విజయం సాధించాలంటే వినియోగదారుల అవసరాలను





గుర్తించి, వారికి నాణ్యమైన సేవలను అందించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా వైద్య సేవల విషయంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, సామాన్యులకు సైతం అందుబాటు ధరల్లో సేవలు అందేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కస్టమర్లకు మెరుగైన సేవలు అందిస్తూ వారి నమ్మకాన్ని చూరగొంటే వ్యాపారం అభివృద్ధి చెందడంతో పాటు ప్రజల ఆదరణ కూడా లభిస్తుందని పేర్కొన్నారు. నూతనంగా ప్రారంభించిన "ది స్కిన్ ఎట్లియర్" క్లినిక్ ప్రజలకు మెరుగైన చర్మ వైద్య సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ నిర్వాహకులను బండి రమేష్ అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైద్యులు, క్లినిక్ నిర్వాహకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పీజేఆర్ స్టేడియంలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు



( ఆగస్టు 29- హంస కలంవార్త )

మేజర్ ధ్యాన్‌చంద్‌కు ఘన నివాళులు.. క్రీడా కోచ్‌లకు సన్మానం చందానగర్‌లోని పీజేఆర్ స్టేడియంలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర హాకీ సంఘం అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హాకీ దిగ్గజం, భారత క్రీడా రంగానికి ప్రపంచస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పలువురు క్రీడా కోచ్‌లు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. భారత హాకీ రంగంలో తనదైన ముద్ర వేసిన మేజర్ ధ్యాన్‌చంద్ తన హాకీ స్టిక్ ప్రతిభతో దేశానికి ప్రపంచ క్రీడా పటంలో ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని కొనియాడారు. ఆయన జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించుకోవడం ప్రతి క్రీడాకారుడికి గర్వకారణమన్నారు. యువత క్రీడల వైపు మరింతగా ఆకర్షితులై, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం పీజేఆర్ స్టేడియంలో వివిధ క్రీడలకు శిక్షణ అందిస్తున్న కోచ్‌లను హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు కోచ్‌లు చేస్తున్న కృషిని ఈ సందర్భంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో స్టేడియం అడ్మిన్ వీరానంద్, కోచ్‌లు కెన్నెడీ, రవీందర్, వెంకట్ గౌడ్, లక్ష్మణ్, రవి, శ్రీకాంత్, మహేష్, నవీన్, ప్రమోద్, కోవెల తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్‌లో 'ది స్కిన్ అటెలియర్' ప్రారంభం

- ఆధునిక సాంకేతికతతో నాణ్యమైన చర్మ సంరక్షణ సేవలు అందించాలి: కూన శ్రీశైలం గౌడ్



హైదరాబాద్, ఆగస్టు 29: ( ఆగస్టు 29- హంస కలంవార్త )

నిజాంపేట్ ఎక్స్‌రోడ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన 'ది స్కిన్ అటెలియర్' స్కిన్ కేర్ సంస్థ ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై సంస్థను ప్రారంభించారు. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ కుమార్తె నూతనంగా ఏర్పాటు చేసిన ఈ స్కిన్ కేర్ సంస్థ ప్రారంభోత్సవానికి హాజరైన కూన శ్రీశైలం గౌడ్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ప్రజలకు మెరుగైన చర్మ సంరక్షణ సేవలు అందించాలని ఆకాంక్షించారు. 'ది స్కిన్ అటెలియర్' సంస్థ విజయవంతంగా కొనసాగుతూ, భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందాలని కోరారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తూ మంచి గుర్తింపు పొందాలని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మాజీ మేయర్ అజయ్ యాదవ్, గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



హంస కలం వార్త

## కూకట్ పల్లి నియోజకవర్గం బండి రమేష్ నీకు నీ ప్రభుత్వానికి ప్రభుత్వ భూములేవో ప్రైవేట్ భూములేవో తెలియవు

- బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గం కో ఆర్డినేటర్ రెడ్డి సతీష్ అరోరా ఓ ప్రకటన ద్వారా తెలిపారు.

( ఆగస్టు - 29- హంస కలంవార్త )



ప్యారచూట్ లీడర్ బండి రమేష్ నీ లాంటి వలస నాయకులు గత 30 ఎండ్లగా కూకట్ పల్లి నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పై కబ్జాలు అంటూ మొరిగి మొరిగి ప్రజా తీర్పుతో మూసుకున్నారు అని బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గం కో ఆర్డినేటర్ రెడ్డి సతీష్ అరోరా ఓ ప్రకటన ద్వారా తెలిపారు. బండి రమేష్ నీకు నీ ప్రభుత్వానికి ప్రభుత్వ భూములేవో ప్రైవేట్ భూములేవో తెలియవు... ప్రజలను బెదిరించేందుకు డబ్బులు గుంజేందుకు 22ఏ లిస్టులో ప్రైవేట్ భూములను కూడా చేర్చి ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారు... హైదర్ నగర్ సర్వే నంబర్ 145,163, హస్మత్ పేట సర్వే నంబర్ 1 అన్ని కూడా పైగా ప్రాపర్టీస్ గా జూ -14 లో ఉన్నాయి.. అప్పటి నుంచి నిన్న మొన్నటి వరకు కూడా హై కోర్టు, సుప్రీం కోర్టులు ప్రైవేట్ వ్యక్తులకు అనుకూలంగా తీర్పులు ఇచ్చాయి.. వాటి ప్రకారం ప్రజలు కొనుగోలు చేసి ఇళ్లు కట్టుకున్నారు.. దీంతో రాజకీయ నాయకుల పాత్ర ఏముందో విచారణ జరపండి. 1958 నుంచి నేటి వరకు ఎవరెవరు రాజకీయ నాయకులు ఇక్కడి భూముల్లో కబ్జాలు చేసారో మీ ప్రభుత్వం ద్వారా విచారణ జరిపి వెలుగులోకి తెండి.. అంతే కానీ అబద్ధాల పుట్ట మీద మేడలు కట్టిన నీవు నోటికి వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదు

## కామారెడ్డిలో అభివృద్ధిపై చర్చకు సిద్ధం.. కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ సవాల్

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

జిల్లాలో కామారెడ్డి తమ పదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి, కాంగ్రెస్ మూడేళ్ళ పాలనలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమని బీఆర్ఎస్ నాయకులు సవాల్ చేశారు. పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ నివాసంలో శనివారం బీఆర్ఎస్ కౌన్సిలర్లు, నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు.

**కామారెడ్డి వరద వచ్చి ఏడాదైనా..**

ఏడాదిగా వరద ప్రభావిత ప్రాంతానికి ఒక్క రూపాయి నిధులు ఇవ్వని వారికి పిండ ప్రదానం చేయడంలో తప్పేముందని ప్రశ్నించారు. ఇలా అయినా కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కలుగుతుందేమోనని అలా చేశామని, దానిపై కాంగ్రెస్ నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని విమర్శించారు. పట్టణంలో డివైడర్లు శాస్త్రీయ పద్ధతిలో నిర్మించలేదని చెప్పడం సిగ్గుచేటని, జాతీయ రహదారిపై డివైడర్లు ఎలా ఉంటాయో అదే విధంగా నిర్మాణం జరిగిందని తెలిపారు. ఏడాది నుంచి డివైడర్ల మధ్య లైట్లు వెలగడం లేదని, ఆ దారి వెంట వెళ్తుంటే కనిపించడం లేదా అని ప్రశ్నించారు. జీవధాన్ నుంచి చెరువు వద్దకు వెళ్లే రహదారి కేవలం 5 లక్షల రూపాయలు ఖర్చు చేస్తే పూర్తవుతుందని, అది కూడా చేయలేదని, దీనికి కూడా శాస్త్రీయ పద్ధతి కావాలా అని ఎద్దేవా చేశారు.మూడేళ్లలో కోట్లాది రూపాయల పనులు చేశామని చెబుతున్నారని, రూ.5 కోట్ల పనులు కూడా చేయలేదని విమర్శించారు. నాటి సీఎం కేసీఆర్ ఎక్కడికి వెళ్లినా ఆ ప్రాంతంతో పాటు చుట్టుపక్కల నియోజకవర్గాలకు నిధులు మంజూరు చేసేవారని, ప్రస్తుత సీఎం కామారెడ్డికి వచ్చి రూపాయి ఇవ్వకుండా వెళ్లడం శోచనీయమన్నారు. కేసీఆర్ హయాంలో వచ్చిన రూ.23 కోట్ల టుఫిడ్కో ఫండ్స్ జీవో మార్చి పనులు చేస్తున్నారని, రూ.8 కోట్లతో స్టేడియం పనులకు కేటీఆర్ శిలాఫలకం వేస్తే దానినే కొత్త జీవో తెచ్చి ఇండోర్ స్టేడియం పనులు చేస్తున్నారని విమర్శించారు.

కామారెడ్డి రూపాయల పనిచేయలేదు

గత ఐదేళ్ల తమ పాలనలో రూ.150 కోట్ల పనులు జరిగాయని, మూడేళ్లలో రూ.3 పనులు కూడా చేయలేదన్నారు. తమ ప్రభుత్వ హయాంలో రూ.50 కోట్ల పనుల్లో రూ.16 కోట్ల పనులు తిరిగి వెళ్లిపోయాయని, దేవీవిహార్ నుంచి ఎస్పీఆర్ పాఠశాల వరకు రూ.3.5 కోట్లతో సెంట్రల్ లైటింగ్, రోడ్డు పనులు చేస్తే మాజీ ఎమ్మెల్యేకు ఎక్కడ పేరు వస్తుందోనని క్యాన్సిల్ చేయించారని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు నిధులు తెచ్చి, పనులు చేసి తమ విషయంలో మాట్లాడితే బాగుంటుందన్నారు. వరద సమయంలో బాధిత ప్రజల ప్రతి ఇంటికి వెళ్లామని, ఆర్థిక సహాయం అందించామని, ప్రజలకు వెన్నుదన్నుగా ఉన్నామని తెలిపారు. ఎమ్మెల్యే ఎక్కడా కనిపించడం లేదని, వరద సమయంలో బాధిత ప్రజల పట్ల అమానుషంగా మాట్లాడారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కాసర్ల స్వామి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు కుంబాల రవియాదవ్, కౌన్సిలర్లు కౌన్సిలర్లు హఫీజ్, ప్రభాకర్ యాదవ్, లోలం శ్రీనివాస్, మామిండ్ల లక్ష్మణ్, మన్సూర్, భాను పాల్గొన్నారు.



# అన్నదానంతో మానవత్వం చాటిన హోప్ ఫౌండేషన్"

**3600 మందికి పైగా నిరుపేదలు, వృద్ధులు, కార్మికులు, ఆటో డ్రైవర్లకు కడుపునిండా భోజనం**

**"ఆకలితో ఎవరూ ఉండకూడదనే లక్ష్యంతో సేవా కార్యక్రమాలు" --- హోప్ ఫౌండేషన్ నిర్వాహకులు**

చందానగర్, ఆగస్టు 29:( ఆగస్టు 29- హంస కలంవార్త)



"మానవ సేవే మాధవ సేవ" అనే నినాదంతో సేవా కార్యక్రమా లను కొనసాగిస్తున్న హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం గంగారంలో భారీ అన్నదాన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చందానగర్--గంగారం ప్రధాన రోడ్డులోని హోప్ ఫౌండేషన్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు.ఈ సందర్భంగా 3600 మందికి పైగా నిరుపేదలు, వృద్ధులు, వితంతువులు, భవన నిర్మాణ కార్మికులు, ఆటో డ్రైవర్లకు ఫౌండేషన్ సభ్యులు కడుపునిండా భోజనం వడ్డించారు. అన్నం, పప్పు, కూర, పులిహోర, పెరుగు, మంచినీటితో భోజనాన్ని ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికీ అందించారు. ఆకలితో ఎవరూ ఉండకూడదనే లక్ష్యంఈ సందర్భంగా హోప్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ.. ఆకలితో ఎవరూ ఉండకూడదనే లక్ష్యంతో గత కొంతకాలంగా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గంగారం పరిసర ప్రాంతాల్లో అవసరమైన వారికి అన్నదానం చేయడం ద్వారా సేవాభావాన్ని చాటుతున్నామని పేర్కొన్నారు.అన్నదాన కార్యక్రమానికి హాజరైన స్థానిక ప్రజలు హోప్ ఫౌండేషన్ సేవలను అభినందించారు. నిరుపేదలు, కష్టజీవులకు కడుపునిండా భోజనం అందించడం అభినందనీయమని కొనియాడారు.సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ సమాజంలోని నిరుపేదలకు



అండగా నిలుస్తున్న హోప్ ఫౌండేషన్‌కు పలువురు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు, సేవా



కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీఈఐఆర్ పోర్టల్‌తో పోయిన ఫోన్లకు మళ్లీ ప్రాణం!



- **98 మొబైల్ ఫోన్లు రికవరీ.. బాధితులకు అప్పగించిన బాలానగర్ డివిజన్ ఏసీపీ నరేష్ రెడ్డి**
- **సాంకేతిక పరిజ్ఞానంతో చోరీ/పోగొట్టుకున్న ఫోన్లను గుర్తించిన పోలీసులు**

బాలానగర్, ఆగస్టు 29:( ఆగస్టు 29- హంస కలంవార్త )

సెల్‌ఫోన్ పోయిందని ఆందోళన చెందుతున్న బాధితులకు బాలానగర్ డివిజన్ పోలీసులు ఊరటనిచ్చారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ ( సి ఈ ఐ ఆర్ ) పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్‌ఫోన్లను గుర్తించి రికవరీ చేశారు. బాలానగర్, అల్లాపూర్, కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో రికవరీ చేసిన 98 మొబైల్ ఫోన్లను, సుమారు రూ.15.50 లక్షల విలువైన ఫోన్లను శనివారం బాధితులకు అందజేశారు. బాలానగర్ డివిజన్ ఏసీపీ నరేష్ రెడ్డి తన కార్యాలయంలో బాధితులకు ఫోన్లను స్వయంగా అందజేశారు. చాలా కాలం తర్వాత తమ మొబైల్ ఫోన్లు తిరిగి చేతికి రావడంతో బాధితులు ఆనందం వ్యక్తం చేస్తూ పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



సి ఈ ఐ ఆర్ తో సులువుగా ఫోన్ ట్రాకింగ్

ఈ సందర్భంగా ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ.. సెల్‌ఫోన్ పోగొట్టుకున్న వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఫోన్ పోయిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లోని సైబర్ హెల్ప్ డెస్క్‌ను సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే సి ఈ ఐ ఆర్ ఆన్‌లైన్ పోర్టల్‌లో పోయిన మొబైల్ ఫోన్‌కు సంబంధించిన వివరాలను నమోదు చేస్తే, ఫోన్ యొక్క ప్రత్యేక గుర్తింపు సంఖ్య ( ఐ ఎం ఈ ఐ ) ఆధారంగా సాంకేతిక పరిజ్ఞానంతో దాన్ని గుర్తించే అవకాశం ఉంటుందని తెలిపారు. రికవరీ చేసిన ఫోన్లను ధృవీకరణ అనంతరం అసలు యజమానులకు అప్పగిస్తామని పేర్కొన్నారు. సాంకేతిక బృందానికి ఏసీపీ అభినందనలు ఫోన్ల రికవరీలో కీలకంగా పనిచేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఏసీపీ నరేష్ రెడ్డి అభినందించారు. బాలానగర్ సీఐ ప్రశాంత్, అల్లాపూర్ సీఐ నవీన్ కుమార్, కూకట్‌పల్లి సీఐ స్వామి గౌడ్, డీఐలు బానోత్ సక్రమ్, శేఖర్ రెడ్డి, క్రైమ్ టీమ్ ఏఎస్ఐ హనుమయ్య, కానిస్టేబుళ్లు, ఇతర సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి మొబైల్ ఫోన్లను రికవరీ చేయడంపై ప్రశంసలు కురిపించారు. పోగొట్టుకున్న ఫోన్ తిరిగి వస్తుందా? అనే సందేహంతో బాధపడుతున్న ప్రజలకు సి ఈ ఐ ఆర్ సాంకేతికత ఒక భరోసాగా నిలుస్తోందని పోలీసులు తెలిపారు.



హంస కలం వార్త



# షుగర్ ఫ్రీ స్నాక్స్ ఆరోగ్యానికి మంచిదా?




కాలం మారుతున్న కొద్దీ మనం తినే ఆహారంలో కూడా విషపూరిత అంశాలు చేరిపోతున్నాయి. మనం రోజూ తినే ఆహారమే నేడు మనిషి ఎదుర్కొంటున్న అనేక వ్యాధులకు కారణం. మొదట్లో, చెడుకు బానిసలుగా ఉన్నవారు మాత్రమే అనారోగ్యానికి గురవుతారు. అయితే ఇప్పుడు మనం తినే ఆహారంలో కాస్త మార్పు వచ్చినా గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే అవకాశాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఈ మధ్య కాలంలో షుగర్, స్థూలకాయం, క్యాన్సర్ వంటి సమస్యలు పంచదారతో కూడిన ఆహారం తీసుకోవడం వల్ల వస్తాయని చెప్పారు. అందువల్ల, చాలా మంది ప్రజలు చక్కెర ఆహారాలకు దూరంగా ఉండటం , చక్కెర లేని ఉత్పత్తులను తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని గడుపుతున్నారని అనుకుంటారు. అయితే మనం అనుకున్నట్లుగా చక్కెర రహిత ఉత్పత్తులు నిజంగా ఆరోగ్యానికి మంచివేనా? దీని గురించి నిపుణులు ఏమంటారు? పేరు సూచించినట్లుగా, చక్కెరను ఉపయోగించకుండా చక్కెర రహిత ఉత్పత్తులు తయారు చేయబడతాయి . కానీ తీపి రుచిని అందించడానికి తక్కువ కేలరీలతో ప్రత్యామ్నాయ స్వీటెనర్లను ఉపయోగిస్తారు. అస్పర్టమే సాధారణంగా అటువంటి చక్కెర రహిత ఉత్పత్తులలో ఉపయోగిస్తారు. వీటిని సాధారణంగా చూయింగ్ గమ్ , బేకింగ్ సోడాలో ఉపయోగిస్తారు. అస్పర్టమే కాకుండా, సాచరిన్ , సుక్రలోజ్ కూడా సాధారణంగా చక్కెర రహిత ఉత్పత్తులలో కనిపిస్తాయి. ఇప్పుడు మన ముందున్న ప్రశ్న ఏమిటంటే, చక్కెరను ఉపయోగించకుండా తయారు చేసే ఈ షుగర్ ఫ్రీ ఉత్పత్తుల వినియోగం నిజంగా ఆరోగ్యానికి మంచిదేనా, పోషకాహార నిపుణుడు అమిత గాద్రే ప్రకారం, చక్కెర కంటెంట్ వినియోగంతో పోలిస్తే చక్కెర లేని స్వీట్లు తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదే. ఉత్పత్తులు. కానీ షుగర్ లేదనే కారణంతో ఎక్కువగా తినడం ప్రారంభిస్తే సమస్యలు వస్తాయి. పండుగల సమయంలో తరచుగా భోజనం చేయడంలో తప్పులేదు. ప్రతిరోజూ షుగర్ ఫ్రీ ఉత్పత్తులను తీసుకోవడం ఖచ్చితంగా మంచిది కాదు. షుగర్ ఫ్రీ క్యాండీలలో కూడా మీరు జాగ్రత్తగా ఉండాలి, ఎందుకంటే వాటిలో మీ క్యాలరీలను పెంచే ఇతర పదార్థాలు ఉంటాయి. అమిత ప్రకారం, మీరు వారానికి ఒకసారి చక్కెర లేని ఉత్పత్తిని తీసుకోవచ్చు. మిఠాయిల కోసం మార్కెట్లకు వెళ్లినప్పుడు రెండు రకాల స్వీట్లు దొరుకుతాయి. ఒకదానిలో షుగర్ వాడలేదని రాసి ఉండగా, మరో దానిలో షుగర్ ఫ్రీ అని రాసి ఉంది. మంచి ఆరోగ్యం విషయంలో దేన్ని ఎంచుకోవాలి అనే విషయంలో వినియోగదారులుగా మనం అయోమయం చెందడం సర్వసాధారణం. అయితే రెంటికి ఏమైనా తేడా ఉందా? లేక వీరిద్దరూ మిఠాయిల కోవకు చెందినవారే అనే సందేహం రావడం సహజం. వారు చక్కెరను ఉపయోగించరు లేదా చక్కెర రహితంగా లేబుల్ చేయబడిన ఉత్పత్తులలో చక్కెరకు ప్రత్యామ్నాయంగా ఏ ఇతర ఉత్పత్తిని ఉపయోగించరు. కానీ ఆ మిఠాయిని తయారు చేయడానికి ఉపయోగించే ఇతర పదార్థాలు తీపి భాగం కలిగి ఉండవచ్చు. కానీ షుగర్ ఫ్రీ ఉత్పత్తులలో చక్కెర ఉండదు. బదులుగా, అస్పర్టమే, సాచరిన్ , సుక్రలోజ్ వంటి పైన పేర్కొన్న పదార్థాలు ఉపయోగించబడతాయి. వీటిలో ఏది తినాలనేది మన ఇష్టం.

## ఈ టీలు తాగితే చాలు.. బెల్లీ ఫ్యాట్ కరిగిపోవడం ఖాయం!



ప్రస్తుత రోజుల్లో స్త్రీ పురుషులు చాలామంది అధిక బరువు బెల్లీ ఫ్యాట్ సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిందే. వీటి కారణంగా చాలామంది వారి సొంత పనులు చేసుకోవడానికి కూడా ఇబ్బంది పడుతూ ఉంటారు.కొన్ని కొన్ని సార్లు ఈ బెల్లీ ఫ్యాట్ కారణంగా బాడీ షేమింగ్ కామెంట్స్ ని కూడా ఎదుర్కోవాల్సి వస్తూ ఉంటుంది. అయితే ఈ బెల్లీ ఫ్యాట్ ని కరిగించుకోవడం కోసం కొన్ని రకాల టీలు బాగా ఉపయోగపడతాయి అని చెబుతున్నారు. ఇంతకీ ఆ టీ లు ఏవి అన్న విషయానికి వస్తే.. బరువు తగ్గడానికి ఉపయోగించే టీలను స్లిమ్మింగ్ టీలు అని పిలుస్తారు. ఈ స్లిమ్మింగ్ టీకి దాని ప్రభావాన్ని అందించే రెండు ప్రాథమిక పదార్థాలు కెఫిన్ , పాలీఫెనాల్స్. అదనపు ట్రైగ్లిజరైడ్‌లను కరిగించే నిర్దిష్ట ఎంజైమ్‌ను ప్రేరేపించడం ద్వారా, పాలీఫెనాల్స్ భాగం శరీరంలో అధిక ట్రైగ్లిజరైడ్ ఏర్పడే ప్రమాదాన్ని తొలగిస్తుందట. అలాగే శరీరంలో కొవ్వును సైతం కరిగిస్తుందని చెబుతున్నారు. కాగా స్లిమ్మింగ్ టీ తాగడం వల్ల జీవక్రియ రేటును పెంచడంలో సహాయపడుతుందట. ఇది శరీరంలో కొవ్వును చాలా తొందరగా కరిగిస్తుందని, ఇది వినియోగించే కేలరీల పరిమాణాన్ని కూడా తగ్గిస్తుందని చెబుతున్నారు. కార్బోహైడ్రేట్లు, చక్కెరలను కొవ్వుగా మార్చకుండా శరీరాన్ని నిరోధిస్తుందట. ఇది శరీరంలో ని కొవ్వు పరిమాణాన్ని తగ్గిస్తుందని, మీరు బరువు తగ్గడానికి కొన్ని సులభమైన కార్యకలాపాలతో స్లిమ్మింగ్ టీని కూడా తాగేస్తే, సులభంగా బరువు తగ్గవచ్చని చెబుతున్నారు వైద్యులు. బయట మార్కెట్లో మనకు అనేక రకాల స్లిమ్మింగ్ టీలు అందుబాటులో ఉన్నాయి. వాటిని తాగడం వల్ల ఈజీగా మీరు అధిక బరువుతో పాటు బెల్లీ ఫ్యాట్ ని కూడా కరిగించుకోవచ్చు.

## ఈ ఫేస్ ప్యాక్ ట్రై చేస్తే చాలు.. నిముషాల్లో స్కిన్ మెరిసిపోవాల్సిందే!

చాలామంది స్త్రీ పురుషులు అందంగా కనిపించడం కోసం వేలకు వేలు డబ్బులు ఖర్చు చేస్తూ ఉంటారు. బ్యూటీ పార్లర్ల చుట్టూ తిరుగుతూ, రకరకాల బ్యూటీ ప్రోడక్టులు ఉపయోగిస్తూ ఉంటారు. ఇంకొందరు సహజంగా కనిపించే అందం కోసం ప్రయత్నిస్తూ ఉంటారు. కొందరు ఫంక్షన్ల కోసం నిమిషాల్లోనే మెరిసిపోయే స్కిన్ కావాలని కోరుకుంటూ ఉంటారు. మరి అలాంటి వాళ్ళు ఎటువంటి ఫేస్ ప్యాక్ ట్రై చేయాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. అందులో మొదటిది శనగపిండి, పసుపు ఫేస్ ప్యాక్ కూడా ఒకటి. ఈ ప్యాక్ చేయడానికి మీరు రెండు టేబుల్ స్పూన్ల శెనగపిండి, ఒక టీస్పూన్ పసుపు పొడిని కలపాలి. పేస్ట్ చేయడానికి పాలు లేదా రోజ్ వాటర్ ఉపయోగించవచ్చు. దీన్ని మీ ముఖానికి అప్లై చేసి 20 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తర్వాత శుభ్రం చేస్తే సరిపోతుందట. మరొక రెమిడీ విషయానికి వస్తే.. బంగాళదుంప అలోవెరా, శెనగపిండి ఫేస్ ప్యాక్.. అయితే ఈ ప్యాక్ చేయడానికి బంగాళదుంప గుజ్జు, అలోవెరా జెల్ , రెండు టేబుల్ స్పూన్ల శెనగపిండిని కలపాలి. మీరు పేస్ట్ చేయడానికి నీటిని ఉపయోగించవచ్చు. ఈ ఇన్ఫ్ ఫేస్ ప్యాక్‌ని అప్లై చేసి, మీ చర్మంపై 10 నిమిషాల పాటు ఉంచి, తర్వాత శుభ్రం చేయవచ్చని చెబుతున్నారు. మరో ఫేస్ ప్యాక్ విషయానికి వస్తే.. నిమ్మకాయ టమాటో ఫేస్ ప్యాక్ తో ఇన్స్టాంట్ అందాన్ని పొందవచ్చు అని చెబుతున్నారు. మరి ఈ మిశ్రమాన్ని ఎలా తయారు చేసుకోవాలి అన్న విషయానికి వస్తే.. ఈ ప్యాక్ కోసం, టొమాటో గుజ్జును తీసుకొని, ఒక టీస్పూన్ నిమ్మరసం జోడించాలి. అలా అప్లై చేసి 15 నిమిషాల పాటు అలాగే ఉంచి ఆ తర్వాత ముఖం శుభ్రం చేసుకోవాలి. మెరిసే చర్మం సొంతం కావాలి అనుకున్న వారు కాఫీ పాలు ప్యాక్ ట్రై చేస్తే చాలు. అందుకోసం ఈ రెండు పదార్థాలను 2:1 నిష్పత్తిలో కలిపి, మీ ముఖం మీద అప్లై చేయాలి. పాలలోని లక్షణాలు మీ చర్మానికి స్థితిస్థాపకతను నిర్ధారిస్తాయి. ఇది ముఖంపై ముడతలను తగ్గించడంతో పాటు, ముఖం మెరిసిపోయేలా చేయడంలో సహాయపడుతుందని చెబుతున్నారు.



## ఉద్యోగులు చేయి, మణికట్టు నొప్పితో ఎందుకు బాధపడుతున్నారు..?



నిరంతరం కంప్యూటర్ ముందు కూర్చునే వృత్తి నిపుణులు పని చేయడం సహజం. రోజులో ఎక్కువ భాగం పనికి కేటాయించడం అనేది కొంత మందిలో ఏదో ఒక అవసరం , ఆధునిక జీవనశైలి వలె దీనిని నివారించలేము అనేది కూడా వాస్తవం. చాలా మంది పని నిపుణులు పనిలో ఎక్కువ గంటలు గడపడం వంటి అనేక కారణాల వల్ల వేళ్లు, మణికట్టు, మోచేతులు , చేతుల్లో తీవ్రమైన నొప్పిని అనుభవిస్తారు. ఈ నొప్పిని తనిఖీ చేయకపోతే, ఇది దీర్ఘకాలిక చలనశీలత సమస్యలకు దారి తీస్తుంది. మీరు చేయగలిగే అనేక చేతి వ్యాయామాలు ఉన్నాయి, దీని కోసం డాక్టర్ లేదా ఫిజియోథెరపిస్ట్ మీకు మార్గనిర్దేశం చేయవచ్చు. ఆఫీసుకు వెళ్లేవారిలో చేయి నొప్పికి ఆరు సాధారణ కారణాల గురించి తెలుసుకుందాం. కంప్యూటర్‌ను ఉపయోగిస్తున్నప్పుడు టైపింగ్, మౌస్ ఉపయోగించడం, చేతిని నిరంతరం ఎత్తడం వంటి పునరావృత కదలికలు తరచుగా జరుగుతాయి, ఇది కండరాలు, స్నాయువులు , నరాలలో మంట , మైక్రోట్రామాకు దారితీస్తుంది. ఇది సాధారణంగా మణికట్టు, మోచేతులు , భుజాలను ప్రభావితం చేస్తుంది. కీబోర్డ్ , మౌస్ ఎక్కువసేపు ఉపయోగించడం వల్ల తరచుగా చేతులు , మణికట్టులో నొప్పి వస్తుంది. కొన్నిసార్లు తప్పు టైపింగ్ టెక్నిక్ లేదా గ్రిప్ ఉపయోగించే అవకాశాలు ఉన్నాయి. ఇందుకోసం మధ్యమధ్యలో చిన్నపాటి విరామాలు తీసుకోవడం, చేతులు, చేతులు, భుజాలను సాగదీయడం వంటి సాధారణ వ్యాయామాలు చేయవచ్చు. మీ కుర్చీ చాలా ఎత్తుగా లేదా చాలా తక్కువగా ఉంటే లేదా మీ డెస్క్ , మానిటర్ సరిగ్గా సర్దుబాటు చేయకపోతే, అది మీ మెడ, భుజాలు , చేతుల్లో ఒత్తిడిని కలిగిస్తుంది . ఈ నొప్పి మీ మణికట్టును ప్రభావితం చేసే కార్పల్ టన్నెల్ సిండ్రోమ్ , స్నాయువుల వాపు వంటి టెండినిటిస్ వంటి సమస్యలను కలిగిస్తుంది. మీకు సరిపోయేలా కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం ఈ సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. మీరు విరామం లేకుండా చాలా గంటలు పని చేస్తున్నారని గమనించండి. వ్యాయామం లేకపోవడం లేదా శారీరక శ్రమ లేకపోవడంతో పాటు పెరిగిన పని , ఒత్తిడి తీవ్రమైన నొప్పికి దారి తీస్తుంది. టెన్నిస్ ఎల్బో లేదా గోల్ఫర్స్ ఎల్బో వంటి టెండినిటిస్ (కండరాల వాపు) వంటి పరిస్థితులను నిర్ధారించడానికి మీ వైద్యుడికి వైద్య పరీక్ష సహాయపడుతుంది , ఇవి మోచేయిని ప్రభావితం చేసే సాధారణ సమస్యలు. ముఖ్యంగా పునరావృత కార్యకలాపాలు చేసే వ్యక్తులలో ఈ నొప్పులు సర్వసాధారణం. అలాంటి నొప్పి లేదా అసౌకర్యం ఉంటే, వైద్యుడిని చూడటం మంచిది. ఒక వ్యక్తి పేలవమైన , నిష్క్రియాత్మక జీవనశైలిని నడిపించినప్పుడు , శారీరక శ్రమలకు తక్కువ సమయం ఇచ్చినప్పుడు, వారు కండరాల నొప్పి సమస్యను అభివృద్ధి చేయవచ్చు. అదనంగా, ధూమపానం లేదా ఊబకాయం , మునుపటి గాయాలు లేదా మధుమేహం , ఆర్థరైటిస్ వంటి సమస్యలను కలిగి ఉన్న వ్యక్తులు చేతులు , చేతుల్లో నొప్పిని కలిగి ఉంటారు. దీని కోసం, క్రమం తప్పకుండా స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయండి , మీ పని స్థలాన్ని మీకు సౌకర్యవంతంగా ఉంచండి. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు కూడా చేయించుకోండి.

## తిప్పతీగ ఆకు తింటే తిప్పలన్నీ మాయం..



తిప్పతీగ ఆయుర్వేదంలో చాలా పురాతనమైన ఔషధ మొక్క. దీని ఆకులు, కాండం రెండూ అనేక ఆరోగ్య సమస్యలకు మంచి ఔషధంగా పనిచేస్తాయి. ఈ మొక్కలో పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి.ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అనేక వ్యాధులను తగ్గించడంలో సహాయపడుతుంది.1. ఎముకలు: తిప్ప తీగను ప్రధానంగా ఎముకల బలహీనత, విరుగుడు గాయాలు (ఫ్రాక్చర్) సందర్భాలలో ఉపయోగిస్తారు. ఇది ఎముక కణాలను పునరుత్పత్తి చేస్తుంది. విరిగిన ఎముకలు మళ్లీ త్వరగా కుదించడానికి సహాయపడుతుంది. ఇందులో కాల్షియం, ఫాస్పరస్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇది ఎముకల కండరాలను బలపరుస్తుంది.2. జీర్ణక్రియ: తిప్ప తీగ ఆకులను జీర్ణ సమస్యలకు ఆయుర్వేద వైద్యంలో విరివిగా ఉపయోగిస్తారు. ఇది అజీర్ణం, గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తాయి. తిప్ప తీగ ఆకుల ముద్దను తింటే జీర్ణక్రియ మెరుగు పడుతుంది.3. బరువు తగ్గడం: బచ్చలి కూరను బరువు తగ్గించే ప్రక్రియలో కూడా ఉపయోగిస్తారు. ఈ మొక్కలో ఉండే కాంపౌండ్స్ కొవ్వును కరిగించి శరీరంలో కొవ్వు నిల్వలను తగ్గిస్తాయి. ఇది శరీరంలో జీవక్రియను పెంచుతుంది. తద్వారా క్యాలరీలు తక్కువగా ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఇది సహాయపడుతుంది. 4. చక్కెర నియంత్రణ: తిప్పతీగ ఆకులు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. మధుమేహం ఉన్నవారికి ఇది ప్రధానంగా ఉపయోగపడుతుంది. ఈ మొక్కలోని రసాయనాలు ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను స్థిరంగా ఉంచుతాయి. అందువలన, ఇది మధుమేహం ప్రభావాన్ని తగ్గిస్తుంది. 5. కీళ్లనొప్పులు: తిప్ప తీగలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కీళ్ల నొప్పులను తగ్గిస్తాయి. కీళ్లనొప్పులు వంటి వ్యాధుల నివారణలో ఈ మొక్కను ఉపయోగించడం వల్ల శరీరంలోని కీళ్లలో మంట మరియు నొప్పులు తగ్గుతాయి. జాయింట్ సెన్సిటివిటీని తగ్గించడం ద్వారా జాయింట్ ఫ్లెక్సిబిలిటీని మెరుగుపరుస్తుంది. 6. చర్మ సమస్యలు: తిప్ప తీగ ఆకులు చర్మ సమస్యలకు ఉపయోగపడతాయి. ఇందులోని క్రిమినా శక లక్షణాలు కోతలు, కాలిన గాయాలు, చర్మ ఇన్ఫెక్షన్ల వంటి చర్మ సమస్యలను నివారిస్తాయి. ఆకును రసాన్ని తీసుకుని చర్మానికి రాసుకుంటే చర్మంపై జిడ్డు, మొటిమలు తగ్గుతాయి.

## అందం కోసం విలువైన రహస్యం పటిక

పటిక అనేది బహుముఖ సహజ నివారణ. పటికను మీరు సాధారణంగా కొన్ని షాపుల్లో చూసే ఉంటారు. ఈ పటికలో క్రిమి సంహారక గుణాలు కలిగి ఉండడంతో, గాయాలైనప్పుడు రక్తం కారిపోకుండా పటిక కాపాడగలదు. ఇందులోని పొటాషియం, అల్యూమినియం, సల్ఫేట్ అనే రసాయన పదార్థాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరిస్తాయి. ఇది జుట్టును శుభ్రపరచడంలో, శరీరంపై ముడుతలకు చికిత్స చేయడంలో, చెమటను నియంత్రించడంలో, చిగుళ్ల రక్తస్రావం నుండి ఉపశమనం పొందడంలో ఇంకా మూత్ర ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. పటికను దంతాలను శుభ్రపరచడానికి మరియు చిగుళ్ళను బలోపేతం చేయడానికి ఉపయోగిస్తారు. ఇది పంటి నొప్పిని కూడా తగ్గిస్తుంది. పటికను దంతాలను శుభ్రపరచడానికి, చిగుళ్ళను బలోపేతం చేయడానికి ఉపయోగిస్తారు. ఇది పంటి నొప్పిని కూడా తగ్గిస్తుంది. పటికలో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. ఇది చర్మంపై ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది. పటిక నీటితో జుట్టు కడగడం వల్ల తలపై ఉన్న జుట్టులో ఉండే మురికి, పేలు వంటి తొలిగిపోతాయి. పటికను రాత్రంతా నీటిలో నానబెట్టి, ఉదయం మీ జుట్టును కడగాలి. యూరిన్ ఇన్ఫెక్షన్ నుండి ఉపశమనం కలిగించేందుకు ప్రైవేట్ పార్ట్ లను శుభ్రం చేయడానికి పటిక నీరు ఉపయోగపడుతుంది.



పటిక పొడి శరీరంలో వాపు, నొప్పిని తగ్గించడంలో ఉపయోగపడుతుంది. ప్రభావిత ప్రాంతంపై దీన్ని పూయడం మంచిది. పటిక నీటిని ముఖానికి పట్టించడం వల్ల ముడతలు తగ్గుతాయి. రెగ్యులర్ గా ఉపయోగించడం వల్ల చర్మం బిగుతుగా, కాంతివంతంగా మారుతుంది. పటిక చెమట వాసనను తగ్గించడంలో సహాయపడుతుంది. పటిక నీటితో స్నానం చేయడం వల్ల చెమట సమస్య తగ్గుతుంది. పటిక నీటితో పుక్కిలించడం చిగుళ్ల నుండి రక్తస్రావం నుండి ఉపశమనం కలిగిస్తుంది. నోటి దుర్వాసనను కూడా తగ్గిస్తుంది.

హంస కలం వార్త

## రెడ్ సెల్యూట్ అమరజీవి కామ్రేడ్ గ్యానం సారయ్య

**హంస కలంవార్త వాజేడు, ఆగస్టు 29**




ములుగు జిల్లా వెంకటాపురం మండలం సిపిఐ (ఎం) పార్టీ సీనియర్ నాయకులు గ్యానం సారయ్య ఐదవ వర్ధంతి సభ 30/ 0 8 /2026 ఆదివారం రోజున ఉదయం 11 గంటలకు వెంకటాపురంలోని సారయ్య ఇంటి వద్ద జరుగును నీతి నిజాయితీకి మారుపేరుగా నిలిచిన మహా నాయకుడు మరణించిన జీవించి ఉండే అమరజీవి ధ్రువతార మనందరికీ మార్గదర్శి దర్శకుడు మన అందరి మధ్య జీవిస్తూనే ఉంటారు మార్క్సిస్టు పార్టీ ముద్దుబిడ్డ నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు పనిచేసిన మచ్చలేని మహా నాయకుడు గ్యనం సారయ్య వెంకటాపురం మండలంలో సి పి ఎం పార్టీకి పెద్దదిక్కుగా పని చేసిన సారయ్య

## థియేటర్‌లో మద్యం సేవించి మహిళపై దాడి.. భయాందోళనలో ఫ్యామిలీ ఆడియన్స్!

**హంస కలంవార్త భద్రాచలం:ఆగస్టు 29**



భద్రాచలంలోని ఏషియన్ థియేటర్‌లో అనూహ్య ఘటన చోటుచేసుకుంది.'ఇరుముడి' సినిమా చూస్తున్న సమయంలో కొంతమంది వ్యక్తులు మద్యం సేవించి వచ్చి ఓ మహిళపై దాడికి పాల్పడినట్లు అక్కడ ఉన్న ఫ్యామిలీ ఆడియన్స్ ఆరోపిస్తున్నారు. ప్రశాంతంగా సినిమా చూడాలని కుటుంబ సభ్యులతో, చిన్నపిల్లలతో థియేటర్‌కు వచ్చిన తమకు ఇలాంటి ఘటనలతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సినిమా థియేటర్‌లో కూడా ప్రశాంతంగా సినిమా చూసే పరిస్థితి లేకపోతే ఇక కుటుంబాలతో బయటకు రావడానికి భయపడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఫ్యామిలీ ఆడియన్స్ వాపోతున్నారు.ఈ ఘటనతో థియేటర్‌కు వచ్చిన మహిళలు, చిన్నపిల్లలు సైతం భయాందోళనకు గురైనట్లు తెలుస్తోంది.ఇలాంటి ఘటనలకు పాల్పడే వారిపై థియేటర్ యాజమాన్యం, పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని ఫ్యామిలీ ఆడియన్స్ కోరుతున్నారు.ప్రశాంతంగా సినిమా చూడటానికి వచ్చిన ప్రేక్షకులకు భద్రత కల్పించాలి.. థియేటర్లలో కుటుంబ ప్రేక్షకులకు ఇబ్బంది కలిగించే ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రేక్షకులు కోరుతున్నారు.

## ఆర్టిఏ కార్యాలయాల్లో ఇంకేత కాలం ఈ దోపిడి

**వినియోగదారుల హక్కుల కార్యకర్త,**

**రాష్ట్రపతి అవార్డు గ్రహీత పరికిపండ్ల వేణు.**

**హంస కలంవార్త హనుమకొండ:ఆగస్టు 29**



: ఆర్టిఏ కార్యాలయాల్లో జరగాల్సిన పనులకు ఇంకెంత కాలం అదనంగా చెల్లింపులు చేస్తూ జేబులు ఖాళీ చేసుకోవాలి అంటున్నారు వినియోగదారుల ఉద్యమకారుడు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత పరికిపండ్ల వేణు. డ్రైవింగ్ లైసెన్స్, ఆర్ సి బుక్ రెన్యువల్, చిరునామా మార్పు లాంటి పనులకు ప్రత్యేకంగా ఆర్టీవో కార్యాలయాలకు వెళ్లకుండానే ఆన్ లైన్ లో ఇంటి నుంచే పొందే వీలుగా కేంద్ర ప్రభుత్వం వినియోగదారుల సౌకర్యార్థం "సారథి పోర్టల్" తీసుకువచ్చింది. ఈ పోర్టల్ సాయంతో ఎం పరివాహన్ యాప్ లో పలు సేవలను ప్రత్యేకంగా ఆర్టీవో కార్యాలయాలకు వెళ్లకుండానే ఇంటి నుంచి పొందవచ్చని ప్రభుత్వాలు చెబుతున్నాయి కాని ఆచరణలో కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిపోయినట్లు గా అంతకుముందు ఆర్టిఏ ఆఫీసుల్లో అయ్యే ఖర్చుకు అదనంగా మరొక ఖర్చు వచ్చి చేరిందంటు ఆవేదనను వ్యక్తపరిచారు ఆయన. తన ఆర్ సి బుక్ రెన్యువల్ చేయుటకు ఎం పరివాహన్ యాప్ లో ఓపెన్ చేసి చూస్తే ఆర్ సి బుక్కు వివరాలు ఎంత వెతికినా కనిపించలేదు కారణం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సారధి పోర్టల్ లో రాష్ట్ర ప్రభుత్వం 2025 ఏప్రిల్ లోనే చేరినప్పటికీ వాహనదారుల వివరాలను సారధి పోర్టల్ లోకి డేటాను ఎంటర్ చేయకపోవడంవల్ల పోర్టల్ లో మన వివరాలు కనిపించక పోవడంతో విధిలేని పరిస్థితుల్లో ఆర్టిఏ కార్యాలయాల వద్దగల ఏజెంట్లను సంప్రదించగా వారు అవును సార్ ఆ పోర్టల్ లో మన వివరాలు కనిపించడం లేదు ఆఫీస్ టైమింగ్స్ అయిపోయిన తర్వాత సాయంత్రం ఆఫీస్ సిబ్బంది దగ్గరికి వెళ్లి మాన్యువల్ గా సమాచారాన్ని ఎంటర్ చేయించాలని దానికి అదనంగా 400 రూపాయలు ఖర్చవుతుందనగా, అప్పటికే నా ఆర్ సి రెన్యువల్ చేసుకునే తేది అయిపోయి ఫైన్ పడే పరిస్థితి ఉండడం వలన విధిలేని పరిస్థితుల్లో డబ్బులు చెల్లించి పనిచేయించుకోవడం జరిగిందన్నారు. ఇలా ప్రతిరోజు ఎంతోమంది వినియోగదారులు డ్రైవింగ్ లైసెన్స్, ఆర్ సి బుక్ రెన్యువల్, చిరునామా మార్పు లాంటి పనులకు అదనంగా డబ్బులు చెల్లించి పనులు చేయించు కోవడంతో ఆర్టిఏ ఆఫీసుల్లో పనిచేసే సిబ్బందికి ఇదొక ఆదాయ వనరుగా మారింది కావున వారు సారథి పోర్టల్ లోకి వినియోగదారుల డేటాను అప్ లోడ్ చేసి, అప్ డేట్ చేయటం లేదు కావచ్చు అనిపిస్తుందన్నారు. కావున ఇప్పటికైనా ప్రభుత్వం రవాణా శాఖ అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి తక్షణమే అన్ని వాహనదారుల సమాచార నమోదుకు తగిన చర్యలు తీసుకోని వినియోగదారులను ఈ దోపిడీ నుంచి రక్షించాలని ఈ ప్రజా ప్రభుత్వం ఆ దిశన తగిన చర్యలు తీసుకొని ప్రజలకు సరైన సౌకర్యాన్ని కల్పించాలని కోరుతున్నానన్నారు.

# బోర్గాం(పి) స్కూల్? మైదానాన్ని విస్తరించేందుకు కృషి చేస్తాం: కలెక్టర్?

**నిజామాబాద్ జిల్లా: హంస కలంవార్త**

నిజామాబాద్ నగరంలోని బోర్గాం.పిస్కూల్? మైదానాన్ని విస్తరించేందుకు కృషి చేస్తాం: కలెక్టర్?నగరంలోని బోర్గాం(పి) బోర్గాం(పి) స్కూల్? మైదానాన్ని విస్తరించేందుకు కృషి చేస్తామని కలెక్టర్? భవేష్? మిశ్రా అన్నారు. నిజామాబాద్? : బోర్గశీనగరంలోని బోర్గాం(పి) బోర్గాం(పి) స్కూల్? మైదానాన్ని విస్తరించేందుకు కృషి చేస్తామని కలెక్టర్? భవేష్? మిశ్రా అన్నారు. శనివారం పాఠశాలను సందర్శించారు.

పాఠశాలకు ప్రశంసలు..పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, అందుబాటులో ఉన్న బోధనా సిబ్బంది గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోనే ఇతర అన్ని ప్రభుత్వ పాఠశాలలతో పోలిస్తే అత్యధికంగా ఈ పాఠశాలలో 1120 మంది విద్యార్థులు చదువుకోవడం, ముగ్గురు ఉపాధ్యాయులకు జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డులు రావడంపై కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. అయితే విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా క్రీడా మైదానం లేదని నిర్వాహకులు తెలుపడంతో, స్కూల్?కుకు ఆనుకుని ఉన్న ఆరోగ్య ఉప కేంద్రం, గ్రంథాలయ భవనాలను కలెక్టర్ పరిశీలించారు. వీటిని సమీపంలో మరో చోటికి మార్చేందుకు ఏమైనా అవకాశాలు ఉన్నాయా అన్నది పరిశీలించాలని, దీనివల్ల పాఠశాలకు క్రీడా మైదానం వసతి సమకూరడంతో పాటు అదనపు తరగతి గదుల నిర్మాణాలకు వీలవుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. బడికి ఆనుకుని ఉన్న ప్రైవేట్ స్థలాన్ని సైతం కొంతమేర సేకరించి పాఠశాలను మరింతగా విస్తరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలకు పరీక్ష..

భోజనంఈ సందర్భంగా కలెక్టర్ పదవ తరగతిని సందర్శించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించారు. ఫిజిక్స్, మ్యాథ్స్, ఇంగ్లిష్? సబ్జెక్టులను



బోధించి, పలు ప్రశ్నలు వేస్తూ సమాధానాలు రాబట్టారు. సరైన సమాధానాలు చెప్పిన విద్యార్థులకు పెన్నులు బహుమతిగా అందజేశారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా సర్కారు బడుల్లో నాణ్యమైన విద్యా బోధనను అందించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. పిల్లలను కేవలం పాఠ్యాంశాలకే పరిమితం చేయకుండా బయటి ప్రపంచానికి సంబంధించిన విషయ పరిజ్ఞానం కూడా కల్పించాలని ఉపాధ్యాయులకు హితవు పలికారు. ఏకాగ్రతతో చదువుకుని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణించాలంటే విషయ పరిజ్ఞానం పెంపొందించుకుని ప్రతిభను మెరుగుపర్చుకోవాలని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. పాఠశాల ఆవరణలో మొక్క నాటారు. కలెక్టర్ వెంట డీఈవో అశోక్, మోపాల్ తహశీల్దార్ రేఖ, ఎంఈవో సాయిలు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్ తదితరులు ఉన్నారు

# సంజీవని ప్రాజెక్టు తదుపరి స్థాయి ఆరోగ్య విప్లవం

**హంస కలంవార్త అరకు:ఆగస్టు 29:-**

మారుమూల గిరిజన ప్రాంతాల్లోని ప్రజలకు వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వైద్యం కోసం కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సిన అవసరం లేకుండా వైద్యం వారి దగ్గరకు రావాలన్న దే ప్రజా ప్రభుత్వం సంకల్పం అని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో ప్రతి కుటుంబానికీ నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యమని వ్యక్తిగత డిజిటల్ హెల్త్ రికార్డులను రూపోందించేలా చేపట్టిన సంజీవని తో ప్రతీ ఒక్కరి ఆరోగ్యాన్ని సంరక్షిస్తామని సీఎం వివరించారు. ఈ ప్రాజెక్టును త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అరకు లోయ నియోజకవర్గం గన్నెలిలో సంజీవని ప్రాజెక్టు అమలు తీరును ముఖ్యమంత్రి పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజా వేదిక వద్ద ముఖ్యమంత్రి ప్రసంగించారు. గిరిజన ప్రాంతాల్లో ప్రతి కుటుంబ జీవన ప్రమాణాలు మెరుగుపడాలని, అదే నిజమైన అభివృద్ధి అని చంద్రబాబు అన్నారు. గిరిజన ప్రాంతాలకు మెరుగైన వైద్య సదుపాయాల కోసం రూ.250 కోట్లతో ట్రైబల్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంప్లీషన్ మిషన్ తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. సికిల్‌సెల్, తలసేమియా బాధితులకు నెలకు రూ.10 వేల పెన్షన్ అందిస్తున్నామని తెలిపారు. త్వరలో రాష్ట్రంలోని అన్ని మండలాల్లో తక్కువ ధరకే మందులు అందించే జన ఔషధి కేంద్రాలు ప్రారంభిస్తామని చెప్పారు. అల్లూరి జిల్లాలో సంజీవని కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని సీఎం తెలిపారు. గతంలోనే అల్లూరి సీతారామరాజు గిరిజనులకు ఆయుర్వేద వైద్యాన్ని అందించారని గుర్తుచేశారు. అలాంటి మహనీయుడిని నిత్యం స్మరించుకునేందుకు కొత్తగా నిర్మించిన ఎయిర్‌పోర్టుకు ఆయన పేరు పెట్టామని చెప్పారు. థింసా నృత్యంతో గిరిజన బిడ్డలు గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించడం అభినందనీయమన్నారు.

డ్రోన్లతో అత్యవసర ఔషధాలు, వ్యాక్సీన్లు తరలింపు

ఏజెన్సీ ప్రాంతాల నుంచి రోగుల రక్త నమూనాలను డ్రోన్ల ద్వారా పెద్ద ఆసుపత్రులకు తరలించి పరీక్షలు నిర్వహించి చికిత్స అందించేలా చర్యలు చేపట్టామని సీఎం తెలిపారు. తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ ద్వారా గర్భిణులకు సేవలందిస్తున్నామని, 104 వాహనాల ద్వారా సంచార వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. ఇంటి వద్దే 41 రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే కుప్పం నియోజకవర్గం, చిత్తూరు జిల్లాలో సంజీవని ప్రాజెక్టును అమలు చేస్తున్నామని, ఇది రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనూ గేమ్ చేంజర్‌గా మారుతుందని అన్నారు. అత్యవసర వైద్య సేవల కోసం అల్లూరి జిల్లాలో 150 వాహనాలతో ఎమర్జెన్సీ లైఫ్‌లైన్ నెట్‌వర్క్ ఉందని చెప్పారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఐదు సూత్రాలతో ప్రణాళికలు రూపొందించామని చంద్రబాబు తెలిపారు. 'అడవి తల్లి బాట' పేరుతో రూ.1,000 కోట్లతో 905 కిలోమీటర్ల రహదారులు నిర్మించామని చెప్పారు. 1.60 లక్షల ఇళ్లకు కుళాయి ద్వారా నీరు అందించడంతో పాటు సోలార్ రూఫ్‌టాప్‌లను ఏర్పాటు చేస్తామన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఉపాధి పెంచేందుకు అరకు కాఫీని మరో లక్ష ఎకరాల్లో సాగు చేసేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. అరకు ప్రాంతానికి పర్యాటకుల సంఖ్య పెరిగిందని, హోమ్‌స్టేల ద్వారా ఆతిథ్యం అందిస్తే గిరిజన కుటుంబాలకు ఆదాయం వస్తుందని చెప్పారు. పరిశ్రమల్లో గిరిజన యువతకు ఉద్యోగాలు దక్కేలా నైపుణ్యాభివృద్ధి కల్పిస్తామని తెలిపారు. వచ్చే మూడేళ్లలో లక్ష మంది యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలన్నదే ప్రభుత్వ ఆలోచన అన్నారు.

జీఓ నెంబర్ 3కు ప్రత్యామ్నాయం

గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగాలన్నీ స్థానికులకే దక్కేలా జీఓ నంబర్ 3ను తమ ప్రభుత్వమే తీసుకొచ్చిందని సీఎం అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో సుప్రీంకోర్టు దాన్ని రద్దు చేసిందని ఆరోపించారు. అందరికీ ఆమోదయోగ్యమైన ప్రత్యామ్నాయాన్ని త్వరలో తీసుకొస్తామని తెలిపారు. గిరిజన బిడ్డలు దేశంలోని అత్యుత్తమ విద్యాసంస్థల్లో చదవాలన్న ఉద్దేశంతో ఐఐటీ మద్రాస్‌తో ఒప్పందం చేసుకున్నామని చెప్పారు. ఐఐటీ, నీట్ వంటి పరీక్షలకు ప్రత్యేక కోచింగ్ అందిస్తున్నామని తెలిపారు. 2014లో విశాఖ జిల్లాలో ఏర్పాటు చేసిన మెడ్‌టెక్ జోన్ ఇప్పుడు ప్రపంచ స్థాయి వైద్య పరికరాలను తయారు చేస్తోందని చంద్రబాబు తెలిపారు. కరోనా సమయంలో పెద్దఎత్తున వైద్య పరికరాలు అందించిందన్నారు. మెడ్‌టెక్ జోన్ ఉత్పత్తులు అల్లూరి సీతారామరాజు ఎయిర్‌పోర్టు ద్వారా ప్రపంచానికి ఎగుమతి అవుతాయని చెప్పారు. సెప్టెంబరు 2న పోలవరం ఎడమ కాలువ ద్వారా గోదావరి నీటిని అనకాపల్లికి తీసుకొస్తున్నామని సీఎం తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే డీఎస్సీ ద్వారా పెద్దఎత్తున ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. తొలి సంతకంతో 16 వేల ఉద్యోగాలు ఇస్తే లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.

బలవంతపు మత మార్పిడులకు కేరాఫ్ అడ్రస్ గొడ్డలి పార్టీ

గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేసి వ్యవస్థలను అస్తవ్యస్తం చేశారని చంద్రబాబు విమర్శించారు. జే బ్రాండ్లు, కల్తీ మద్యం ద్వారా కొన్ని వేల మందిని పొట్టన పెట్టుకుని ప్రజల ఆరోగ్యాన్ని నాశనం చేశారని ఆరోపించారు. జే బ్రాండ్లను రద్దు చేసి మద్యం విధానాన్ని ప్రక్షాళన చేశామని చెప్పారు. గతంలో గంజాయి ద్వారా ఏజెన్సీ ప్రాంతానికి చెడ్డపేరు తెచ్చారని విమర్శించారు. ఇప్పుడు కాఫీ, మిరియాలు వంటి ప్రత్యామ్నాయ పంటలతో గిరిజనులకు ఆదాయ మార్గాలు చూపుతున్నామని తెలిపారు. గ్రూప్-1 పరీక్షల్లో గత పాలకులు అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఆర్డీఓ స్థాయి అధికారులను ఎంపిక చేసే పరీక్షా పత్రాలను ఓ ఎలక్ట్రీషియన్, ఓ అటెండర్ చేత దిద్దించారని అన్నారు. గ్రూప్-1 పరీక్షలు రాసిన అభ్యర్థుల జీవితాలతో ఆడుకున్నారని విమర్శించారు. గత పాలనలో దేవాలయాల ప్రతిష్ఠను దెబ్బతీశారని, బలవంతపు మత మార్పిడులు చేశారని చంద్రబాబు ఆరోపించారు. ఓ మాజీ మంత్రి కోడలు బయటకు వచ్చి ఇంట్లో జరిగిన ఘటనలను వెల్లడించిందన్నారు. బలవంతంగా మత మార్పిడి చేయించే ప్రయత్నం చేశారని ఆమె చెప్పినట్లు తెలిపారు. బయట హిందువులుగా చెలామణి అవుతూ మతం మార్చే ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. మత విశ్వాసాలను ఎవరూ తప్పుపట్టరని, కానీ బలవంతంగా మత మార్పిడి చేయడం సరికాదన్నారు. గత పాలకుల ఐదేళ్లలో దేవాలయాలపై దాడులు జరిగాయని, వాటి పవిత్రతను దెబ్బతీశారని విమర్శించారు. వారి పార్టీలో ఉండాలంటే మత మార్పిడి చేసుకోవాల్సిన పరిస్థితి తెచ్చారని ఆరోపించారు. ఆ పార్టీతో చేతులు కలిపిన ప్రజాప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, అధికారులు జైలు పాలయ్యారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపైనా పూటకో మాట ఆ పార్టీ నేతలు మాట్లాడుతున్నారని సీఎం ఎద్దేవా చేశారు. గతంలో ఏకగ్రీవమని ఇప్పుడు ఎక్కడా కాకూడదనటం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ సమావేశంలో మంత్రులు సత్యకుమార్ యాదవ్, గుమ్మిడి సంధ్యారాణి స్థానిక ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

హంస కలం వార్త



# యూఎస్ ఓపెన్‌కు గంజాయి ఘాటు.. వాసనతో ఆటగాళ్లు ఉక్కిరిబిక్కిరి

**యూఎస్ ఓపెన్‌లో గంజాయి వాసనపై పలువురు ఆటగాళ్ల ఆందోళన**

**సమీపంలోని పార్క్ నుంచి వస్తున్న వాసనతో ఏకాగ్రత దెబ్బతింటోందని ఫిర్యాదు**

**సమస్యపై నిఘా ఉంచామని, కానీ మైదానం బయట నియంత్రించలేమని చెప్పిన నిర్వాహకులు**



ప్రతిష్ఠాత్మక యూఎస్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ ఆదివారం (ఆగస్టు 30) ప్రారంభం కానున్న నేపథ్యంలో, ఆటగాళ్లను ఒక విచిత్రమైన సమస్య ఇబ్బంది పెడుతోంది. న్యూయార్క్‌లోని టెన్నిస్ కోర్టుల సమీపంలోని పార్క్ నుంచి గంజాయి వాసన తీవ్రంగా వస్తుండటంపై పలువురు ప్లేయర్లు ఫిర్యాదు చేస్తున్నారు. న్యూయార్క్‌లో 21 ఏళ్లు పైబడిన వారు గంజాయి వినియోగించడం చట్టబద్ధం కావడంతో, ఈ సమస్య తలెత్తుతోంది. ముఖ్యంగా, కరోనా పార్క్‌కు సమీపంలో ఉన్న బయటి కోర్టులలో ఈ ప్రభావం ఎక్కువగా ఉంది. ఈ విషయంపై బ్రిటన్ నంబర్ వన్ ప్లేయర్ కేటీ బౌల్టర్ బహిరంగంగానే అసహనం వ్యక్తం చేసింది. ప్రాక్టీస్ సెషన్ల సమయంలో గంజాయి వాసన చాలా ఎక్కువగా వస్తోందని ఆమె తెలిపింది. "నాకు ఆ వాసన అంటే అస్సలు ఇష్టం లేదు. మ్యాచ్‌పై దృష్టి పెట్టడానికి ప్రయత్నిస్తున్న సమయంలో, ఈ వాసన ఏకాగ్రతను దెబ్బతీస్తోంది. ఆట మధ్యలో ఇలాంటి ఆటంకాలు ఉండకూడదు" అని బౌల్టర్ పేర్కొంది. తన తొలి రౌండ్ మ్యాచ్‌లో అమెరికా వైల్డ్‌కార్డ్ ప్లేయర్ కరోల్ యంగ్ సు లీతో ఆమె తలపడనుంది. కేటీ బౌల్టర్‌తో పాటు ఇతర బ్రిటిష్ క్రీడాకారిణులు ఫ్రాన్ జోన్స్, హ్యారియెట్ డార్ట్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. "గత ఏడాది కూడా ఇదే సమస్య ఎదురైంది. ఇది సాధారణమేనా అని అడిగాను" అని జోన్స్ గుర్తుచేసుకుంది. మరోవైపు, డార్ట్ మాట్లాడుతూ, "ఇది న్యూయార్క్. ఇక్కడ ఇది సర్వసాధారణం. ఈ పరిస్థితి అందరికీ ఒకేలా ఉంటుంది" అని వ్యాఖ్యానించింది. ఈ సమస్యపై టోర్నమెంట్ నిర్వాహక సంస్థ, యునైటెడ్ స్టేట్స్ టెన్నిస్ అసోసియేషన్ (USTA) స్పందించింది. "స్టేడియం బయట జరిగే విషయాలను మేం నియంత్రించలేం. అయినప్పటికీ, మైదానం లోపల ఈ విషయంలో చాలా అప్రమత్తంగా ఉంటాం" అని ఒక ప్రకటనలో తెలిపింది. యూఎస్ ఓపెన్‌లో గంజాయి వాసనపై ఫిర్యాదులు రావడం ఇదే మొదటిసారి కాదు. గత ఏడాది (2023) గ్రీస్ స్టార్ మరియా సక్కారి, వరల్డ్ నంబర్ 20 ఆటగాడు కాస్పర్ రూడ్ కూడా ఇదే సమస్యపై ఫిర్యాదు చేశారు. 2022లో ఆస్ట్రేలియా ఆటగాడు నిక్ కిర్గియోస్, కోర్టు పక్కన ఓ అభిమాని పొగతాగడం వల్ల తన ఆస్తమా తీవ్రమైందని ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.

# ఇతరులతో పోల్చుకోవద్దు.. సెలక్టర్లే మిమ్మల్ని వెతుక్కుంటూ వస్తారు: సూర్యకుమార్ యాదవ్

**యువ క్రికెటర్లు ఇతరులతో పోల్చుకోవద్దన్న సూర్యకుమార్**

**వయసుతో పనిలేదు, సన్నద్ధతే ప్రధానమని స్పష్టీకరణ**

**పరుగులు చేస్తూ ఉంటే సెలక్టర్లే వెతుక్కుంటూ వస్తారని భరోసా**

**దేశవాళీ క్రికెట్‌లో తాను పడిన కష్టాలను గుర్తు చేసుకున్న స్టార్ బ్యాటర్**

**ఎవరూ చూడనప్పుడు నైపుణ్యాలపై దృష్టి పెట్టాలని సూచన**



జాతీయ జట్టులో చోటు కోసం ఎదురుచూస్తున్న యువ క్రికెటర్లకు భారత మాజీ టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కీలక సందేశం ఇచ్చాడు. ఓపిక కోల్పోకుండా పరుగులు చేస్తూ ఉండాలని, తమ సన్నద్ధతపై నమ్మకం ఉంచాలని సూచించాడు. నిలకడగా రాణిస్తే సెలక్టర్లే మిమ్మల్ని వెతుక్కుంటూ వస్తారని, మీ బ్యాటే అన్నింటికీ సమాధానం చెబుతుందని భరోసా ఇచ్చాడు. ఎన్నో ఏళ్ల పాటు దేశవాళీ క్రికెట్‌లో శ్రమించి, ఆలస్యంగా భారత జట్టులోకి వచ్చి అగ్రశ్రేణి బ్యాటర్‌గా ఎదిగిన తన అనుభవాన్ని సూర్య యువతతో పంచుకున్నాడు.

ఒక యువ క్రికెటర్ ప్రయాణంలో ఓపిక ఎంత ముఖ్యమో వివరిస్తూ, 'ఐఏఎన్ఎస్'తో సూర్యకుమార్ మాట్లాడాడు. "ప్రతి ఒక్కరి కథ వేరు, ప్రతి ఒక్కరి ప్రయాణం భిన్నం. అందుకే యువ క్రికెటర్లు ఇతరులతో తమను తాము పోల్చుకోవద్దని నేను చెబుతాను. నేను కూడా ఏళ్ల తరబడి ఏజ్-గ్రూప్, దేశవాళీ క్రికెట్ ఆడాను. కిట్ బ్యాగ్‌తో బస్సులు, రైళ్లలో ఎన్నో ప్రయాణాలు చేశాను. నా అవకాశం కోసం ఓపికగా ఎదురుచూశాను" అని తెలిపాడు.

భారత క్రికెట్‌లో యువ ఆటగాళ్లపై ఉండే తీవ్రమైన ఒత్తిడిని సూర్యకుమార్ ప్రస్తావించాడు. "మన దేశంలో 21 లేదా 25 ఏళ్లకల్లా జట్టులో చోటు దక్కకపోతే కెరీర్ ముగిసిపోయినట్లేనని, మరో మార్గం చూసుకోవాలని చాలామంది భావిస్తారు. కానీ, నా దృష్టిలో వయసు అనేది గడువు కాదు, మీ సన్నద్ధతే అసలైన గడువు" అని పేర్కొన్నాడు. ఎవరూ గమనించనప్పుడు కూడా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడంపైనే దృష్టి పెట్టాలని, కఠోర సాధనను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపవద్దని సూచించాడు. సెలక్టర్ల దృష్టిని ఆకర్షించడానికి ప్రదర్శనలే అత్యంత శక్తిమంతమైన మార్గమని సూర్యకుమార్ అభిప్రాయపడ్డాడు. "క్రికెట్ పరంగా చెప్పాలంటే, మీరు పరుగులు చేస్తూ ఉంటే, మీ బ్యాటే సమాధానం చెబుతుంది. సెలక్టర్లు కచ్చితంగా మిమ్మల్ని గుర్తిస్తారు. మీరు ఉండాల్సిన సరైన స్థానానికి చేరుకుంటారు" అని భరోసా ఇచ్చాడు. తోటి ఆటగాళ్లతో పోల్చుకుని ఆందోళన చెందే యువతకు సూర్యకుమార్ మాటలు స్ఫూర్తినిస్తున్నాయి. కలకు గడువు తేదీ ఉండదని, నిబద్ధతతో సిద్ధమైతే విజయం తప్పక వరిస్తుందని సూర్య తన కెరీర్ ద్వారా నిరూపించాడు.

## అశ్విన్ ఆల్-టైమ్ గ్రేట్స్.. సచిన్‌కు అగ్రస్థానం, ఆసక్తికర ఎంపికలు




భారత క్రికెట్ చరిత్రలో అత్యుత్తమ ఆటగాడు ఎవరనే చర్చపై మాజీ ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌ను భారత ఆల్ టైమ్ గ్రేటెస్ట్ క్రికెటర్‌గా అభివర్ణించాడు. అయితే, ఈ ఎంపిక ప్రక్రియలో విరాట్ కోహ్లీ కంటే జస్ప్రీత్ బుమ్రాకు అశ్విన్ ప్రాధాన్యమివ్వడం క్రీడా వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఒక క్రీడా వెబ్‌సైట్ నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా, అశ్విన్ పలువురు దిగ్గజ క్రీడాకారుల మధ్య ఒకరిని ఎంచుకోవాల్సి వచ్చింది. క్వార్టర్ ఫైనల్స్ తరహా పోరులో కోహ్లీ, బుమ్రా మధ్య ఎవరిని ఎంచుకుంటారని అడగ్గా, అశ్విన్ బుమ్రా వైపు మొగ్గు చూపాడు. "టెస్టు క్రికెట్‌లో కోహ్లీ ఒక లెజెండ్, అందులో సందేహం లేదు. కానీ నేను జస్ప్రీత్ బుమ్రానే ఎంచుకుంటాను" అని తెలిపాడు. బౌలర్‌గా తనకున్న పక్షపాతం కూడా ఈ నిర్ణయానికి కారణమై ఉండవచ్చని సరదాగా వ్యాఖ్యానించాడు. ఇదే క్రమంలో ఎంఎస్ ధోనీ కంటే వీరేంద్ర సెహ్వాగ్‌ను, అనిల్ కుంబ్లే కంటే బుమ్రాను అశ్విన్ ఎంచుకున్నాడు. అనంతరం జరిగిన సెమీ ఫైనల్స్ రౌండ్‌లో బుమ్రాపై దిగ్గజ ఆల్ రౌండర్ కపిల్ దేవ్‌కు ఓటేశాడు. 1983 ప్రపంచకప్ విజయంలో కపిల్ దేవ్ పోషించిన పాత్రను, ఆయన ఆల్ రౌండ్ ప్రతిభను అశ్విన్ కొనియాడాడు. ఇక ఫైనల్‌లో కపిల్ దేవ్‌ను కాదని, సచిన్ టెండూల్కర్‌ను భారత అత్యుత్తమ క్రికెటర్‌గా ప్రకటించాడు. "చివరిగా వ్యక్తిగత ఇష్టాయిష్టాలను కూడా పరిగణనలోకి తీసుకుంటే, నేను సచిన్‌నే ఎంచుకుంటాను" అని అశ్విన్ స్పష్టం చేశాడు.

## 51 ఏళ్ల వయసులో అద్భుతం.. 94 ఏళ్ల క్రికెట్ రికార్డును బద్దలుకొట్టిన మహిళ!

క్రికెట్ చరిత్రలో ఓ అద్భుతమైన అధ్యాయం లిఖితమైంది. వయసు కేవలం ఒక సంఖ్య మాత్రమేనని నిరూపిస్తూ, 'ఐల్ ఆఫ్ మ్యాన్' జట్టు మహిళా క్రికెటర్ జోవాన్నే హిక్స్ సరికొత్త చరిత్ర సృష్టించింది. 51 ఏళ్ల వయసులో అంతర్జాతీయ మ్యాచ్‌లో ఐదు వికెట్ల ప్రదర్శన (ఫైఫర్) చేసి, 94 ఏళ్లుగా చెక్కుచెదరని ప్రపంచ రికార్డును బద్దలుకొట్టింది. ఈ ఘనత సాధించిన అత్యంత పెద్ద వయస్కురాలిగా (పురుషులు, మహిళల విభాగంలో) ఆమె రికార్డు పుటల్లోకి ఎక్కింది. రొమేనియాలో జరుగుతున్న ఉమెన్స్ కాంటినెంటల్ కప్‌లో భాగంగా గ్రీస్‌తో జరిగిన టీ20 మ్యాచ్‌లో జోవాన్ హిక్స్ ఈ చారిత్రాత్మక ఫీట్ సాధించింది. ఈ మ్యాచ్‌లో.. ఆఫ్ స్పిన్నర్ అయిన హిక్స్, తన అద్భుత బౌలింగ్‌తో గ్రీస్ బ్యాటింగ్ ఆర్డర్‌ను కకావికలం చేసింది. కేవలం 10 పరుగులిచ్చి 5 కీలక వికెట్లు పడగొట్టింది. ఆమె ధాటికి గ్రీస్ జట్టు 15 ఓవర్లలో 52 పరుగులకే కుప్పకూలింది. అనంతరం బరిలోకి దిగిన ఐల్ ఆఫ్ మ్యాన్ జట్టు, కేవలం 6 ఓవర్లలో ఒక వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని సునాయాసంగా ఛేదించింది. ఈ ప్రదర్శనతో, జోవాన్నే హిక్స్ 1932లో ఆస్ట్రేలియాకు చెందిన బర్ట్ ఐరన్‌మాంగర్ నెలకొల్పిన రికార్డును అధిగమించింది. దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్టు మ్యాచ్‌లో ఐరన్‌మాంగర్ 49 ఏళ్ల వయసులో ఐదు వికెట్ల ప్రదర్శన చేసింది. అప్పటి నుంచి దాదాపు 94 ఏళ్లుగా ఈ రికార్డు ఎవరికీ సాధ్యం కాలేదు. ఇప్పుడు హిక్స్ ఆ రికార్డును తన పేరున లిఖించుకుంది. అంతేకాకుండా, 50 ఏళ్లు దాటిన తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లో 5 వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా కూడా ఆమె నిలిచింది. విశేషమేమిటంటే, జోవాన్నే హిక్స్ 40 ఏళ్ల వయసులో మహిళల క్రికెట్ ఆడటం ప్రారంభించింది. అయినా పట్టుదలతో రాణిస్తూ ఐల్ ఆఫ్ మ్యాన్ జట్టులో కీలక బౌలర్‌గా ఎదిగింది. ఇప్పటివరకు 22 అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లు ఆడి 33 వికెట్లు పడగొట్టింది. అంతర్జాతీయ టీ20ల్లో ఆమెకు ఇది మూడో ఐదు వికెట్ల ప్రదర్శన కావడం గమనార్హం. ఆమె అసాధారణ ప్రతిభ, పట్టుదల ఎందరికో స్ఫూర్తినిస్తోంది.



హంస కలం వార్త

# డబ్బు లేనివాడి కథ.. 'కింగ్ 100' పవర్‌ఫుల్ గ్లింప్స్ చూశారా?




అక్కినేని అభిమానులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 'కింగ్' నాగార్జున 100వ సినిమా సందడి అధికారికంగా మొదలైంది. నేడు నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్‌తో పాటు ఫస్ట్ గ్లింప్స్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఎన్నో ఊహాగానాల మధ్య ఈ సినిమాకు 'కింగ్ 100' అనే టైటిల్‌ను ఖరారు చేస్తున్నట్లు ప్రకటించి, అభిమానులకు అదిరిపోయే కానుక ఇచ్చారు.'మనుషుల్లో రెండు రకాలు.. ఒకటి డబ్బున్న వాళ్లు, మరొకటి డబ్బు లేని వాళ్లు' అనే పవర్‌ఫుల్ డైలాగ్‌తో విడుదలైన ఈ గ్లింప్స్ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. గ్లింప్స్ చూస్తుంటే, డబ్బు లేని ఓ సాధారణ యువకుడు కసితో ఎదిగి, సమాజంలో 'కింగ్' స్థాయికి ఎలా చేరుకున్నాడు అనే ఆసక్తికరమైన కథాంశంతో సినిమా ఉండబోతున్నట్లు స్పష్టమవుతోంది. ఇందులో నాగార్జున యంగ్ వెర్షన్‌లోనూ కనిపించనుండగా, కథలో ఫాదర్ ఎమోషన్‌కు కూడా ప్రాధాన్యం ఉన్నట్లు తెలుస్తోంది. కొద్ది సెకన్ల వీడియోతోనే మేకర్స్ సినిమాపై భారీ హైప్ క్రియేట్ చేయడంలో సక్సెస్ అయ్యారు.ఈ ప్రాజెక్ట్‌లో మరో ప్రధాన ఆకర్షణ టబు. చాలా సంవత్సరాల తర్వాత నాగార్జున, టబు కలిసి నటిస్తుండటంతో ఈ కాంబినేషన్‌పై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'నిన్నే పెళ్లాడుతా', 'ఆవిడా మా ఆవిడే' వంటి చిత్రాలు హిట్లుగా నిలిచాయి. ఇప్పుడు 'కింగ్ 100'లో టబు పాత్ర కథను మలుపు తిప్పేంత కీలకంగా ఉండబోతుందని సమాచారం. తమిళంలో 'నితమ్ ఒరు వానమ్' వంటి చిత్రంతో గుర్తింపు పొందిన రా కార్తీక్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై అక్కినేని కుటుంబం ఈ చిత్రాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోంది. రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తుండటం సినిమాకు మరో బలం. అన్ని హంగులతో రూపొందుతున్న ఈ చిత్రాన్ని డిసెంబర్ 24న క్రిస్మస్ కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.

# జాక్వెలిన్‌ను వదిలేయాలని నోరా నన్ను వేధించింది: సుకేశ్ చంద్రశేఖర్

రూ.200 కోట్ల మనీలాండరింగ్ కేసులో జైలులో ఉన్న సుకేశ్ చంద్రశేఖర్ ప్రముఖ నటి నోరా ఫతేహిపై సంచలన ఆరోపణలు చేశారు. నోరాకు రాసినట్లుగా చెబుతున్న ఓ చేతిరాత లేఖ సోషల్ మీడియాలో వెలుగులోకి వచ్చింది. ఇందులో నోరా తన డబ్బు కోసమే వెంటపడిందని, నటి జాక్వెలిన్ ఫెర్నాండెజ్‌ను వదిలిపెట్టాలని తనపై తీవ్ర ఒత్తిడి తెచ్చిందని సుకేశ్ ఆరోపించాడు. తాను బాధితురాలినంటూ ఇటీవల నోరా చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఈ లేఖ బయటకు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. 'ఎన్డీటీవీ' కథనం ప్రకారం.. ఈ లేఖ సుకేశ్ రాసిందేనని ధ్రువీకరణ లభించినప్పటికీ, అందులోని ఆరోపణలు మాత్రం ఇంకా నిరూపితం కాలేదని స్పష్టమవుతోంది.

**లేఖలో సుకేశ్ ఆరోపణలు**

"మొరాకోలోని కాసాబ్లాంకాలో ఇల్లు కొనుగోలు చేసేందుకు నోరాకు కోట్లాది రూపాయలు ఇచ్చాను. బాధితురాలిగా నటిస్తూ ఈ నాటకాలు ఆపాలి. లేదంటే ఆ సమయంలో మన మధ్య జరిగిన సంభాషణలను బయటపెడతాను" అని సుకేశ్ ఆ లేఖలో హెచ్చరించాడు. విలాసవంతమైన బహుమతుల గురించి నోరా తనకు వాట్సాప్‌లో మెసేజ్‌లు పంపిందని కూడా ఆరోపించాడు."జాక్వెలిన్‌తో నా సంబంధాన్ని చూసి నోరా అసూయపడింది. జాక్వెలిన్‌ను వదిలేయాలని నన్ను బ్రెయిన్‌వాష్ చేస్తూ, రోజుకు పదిసార్లకు పైగా ఫోన్ కాల్స్‌తో వేధించేది. నన్ను రెచ్చగొట్టవద్దు" అని సుకేశ్ తీవ్రంగా హెచ్చరించాడు. కేసు నేపథ్యం రూ.200 కోట్ల మనీలాండరింగ్ కేసులో సుకేశ్ చంద్రశేఖర్ ప్రధాన నిందితుడిగా ఉన్న విషయం తెలిసిందే. ఈ కేసులో జాక్వెలిన్ ఫెర్నాండెజ్ నిందితురాలిగా ఉండగా, నోరా ఫతేహిని సాక్షిగా చేర్చారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు ఇద్దరినీ పలుమార్లు విచారించారు. అయితే, తాను ఈ కేసులో బాధితురాలినే తప్ప, తనకు ఎలాంటి సంబంధం లేదని నోరా ఫతేహి మొదటి నుంచి వాదిస్తోంది. తాజాగా సుకేశ్ లేఖతో ఈ వివాదం మరోసారి చర్చనీయాంశంగా మారింది.





# ప్రెగ్నెన్సీపై సమంత ఓపెన్ టాక్.. ఎన్ని కిలోలు పెరిగిందో తెలిస్తే షాక్ అవుతారు!

ప్రముఖ నటి సమంత రూత్ ప్రభు ప్రస్తుతం తన గర్భధారణ కాలాన్ని పూర్తిస్థాయిలో ఆస్వాదిస్తున్నారు. ఈ ప్రయాణంలోని ప్రతి దశను, తన అనుభవాలను అభిమానులతో, కాబోయే తల్లులతో పంచుకుంటున్నారు. తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో 'ఆస్క్ మీ ఎనీథింగ్' సెషన్ నిర్వహించిన ఆమె, తన ప్రెగ్నెన్సీకి సంబంధించిన ఎన్నో ఆసక్తికర విషయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె కొత్త తల్లులు, గర్భవతులతో ముచ్చటించారు."బిడ్డ కోసం అవసరమైన వస్తువులన్నీ కొన్నాను. కానీ, ఇప్పుడు వాటిని చూస్తుంటే కాస్త భయంగా ఉంది" అంటూ సమంత తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ సెషన్‌లో ఒక అభిమాని గర్భధారణ సమయంలో బరువు పెరగడం గురించి ప్రస్తావించగా, సమంత బదులిస్తూ.. "మీ బాధ నాకు అర్థమైంది. నేను ఇప్పటికే 11 కిలోలు పెరిగాను" అని తెలిపారు. మరో అభిమాని "బాగా నిద్రపోండి, మీ జీవితం పూర్తిగా మారిపోబోతోంది" అని సలహా ఇవ్వగా, సమంత ఆసక్తికరంగా స్పందించారు.ఇటీవలే తల్లిగా మారిన ఓ యువతి తన దినచర్య గురించి వివరిస్తూ.. "నా బిడ్డకు పాలు పట్టడం, త్రేన్పు తెప్పించడం, జోల పాడటం.. ఇదే రిపీట్ అవుతోంది" అని చెప్పగా, "అది వింటుంటేనే ఒక ఫుల్ టైమ్ ఉద్యోగంలా అనిపిస్తోంది" అని సమంత అన్నారు. బిడ్డకు ఏం పేరు పెట్టాలనుకుంటున్నారని ఒకరు అడగ్గా.. "ఇది నేను ఊహించిన దానికంటే చాలా కష్టంగా ఉంది. బహుశా దీనికి మీ సహాయం అవసరమవుతుంది అనుకుంటున్నాను" అని బదులిచ్చారు. ఈ ప్రెగ్నెన్సీ ప్రయాణాన్ని మీరు ఆస్వాదిస్తున్నారా? అని అడగ్గా, "మనస్ఫూర్తిగా ఆస్వాదిస్తున్నాను" అని ఆమె ఒప్పుకున్నారు. మాతృత్వానికి ఎలాంటి మాన్యువల్ ఉండదని ఒక అభిమాని చెప్పగా, "అది నిజమే. మాతృత్వం చాలా అందమైన, మాయతో కూడిన, జీవితాన్ని మార్చే అనుభవం. అయితే, దీనికోసం ఒక మాన్యువల్ ఉంటే బాగుండేది" అని సమంత సరదాగా వ్యాఖ్యానించారు. ఈ ప్రయాణం తనను ఎంతో శక్తిమంతంగా మార్చిందని, మొదట తాను ఎక్కువగా కంగారు పడతానని అనుకున్నానని ఆమె పేర్కొన్నారు. కాగా, సమంత, రాజ్ నిడిమోరు ఈ ఏడాది డిసెంబర్‌లో తమ బిడ్డకు స్వాగతం పలకనున్నట్లు తెలుస్తోంది.

# మంగ్లీని కాపాడుతున్న ఆ కేంద్ర మంత్రి ఎవరు?: అడ్వకేట్ సుబ్బు

మైక్రో ఫైనాన్స్ కేసు వివాదంలో ప్రముఖ గాయని మంగ్లీ చుట్టూ ముసురుకున్న ఆరోపణల వ్యవహారం మరింత తీవ్రరూపం దాలుస్తోంది. మంగ్లీతో తాను రాజీ పడినట్లు సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను న్యాయవాది సుబ్బు ఖండించారు. ఈ మేరకు ఆయన ఒక వీడియో విడుదల చేస్తూ... కేసు ఉపసంహరణ కోసం మంగ్లీ మనుషుల నుంచి రూ. కోట్లలో ఆఫర్ వచ్చిందని, కానీ తాను దానిని తిరస్కరించిన విషయం ప్రజలందరికీ తెలుసని అన్నారు.కోర్టుల్లో మంగ్లీపై తాను వేసిన పిటిషన్లతో పాటు, తనపై మంగ్లీ చేసిన నిరాధారమైన ఫిర్యాదుల కేసులు ఇప్పటికీ విచారణలోనే ఉన్నాయని సుబ్బు స్పష్టం చేశారు. తీవ్రమైన అక్రమ ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తికి అమెరికాలోని ఎన్నారై తెలుగు నిర్వాహకులు అంతర్జాతీయ వేదికలపై ఎలా అవకాశాలు ఇస్తారని ప్రశ్నించారు. కేసులో నిజానిజాలు తేలేవరకు ఆమెకు విదేశీ షోలలో అవకాశాలు ఇవ్వకూడదని, ఈ విషయమై ఇప్పటికే ఫిల్మ్ ఛాంబర్‌లోనూ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బాధితుల పక్షాన నిలబడ్డ తమను ఊరు దాటవద్దని పోలీసులు ఆంక్షలు విధిస్తుంటే, నిందితురాలిగా ఉన్న మంగ్లీ స్వేచ్ఛగా విదేశాలకు ఎలా వెళ్తోందని నిలదీశారు. ఆమె అరెస్ట్ కాకుండా వెనుకుండి కాపాడుతున్న ఆ కేంద్ర మంత్రి ఎవరో ప్రజలే సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా, ఈ కేసులో కీలక సాక్షి అయిన డ్రైవర్ ఏమయ్యాడు? అతడిని మంగ్లీతో లాలూచీ చేయించింది ఎవరు? అని సంచలన ప్రశ్నలు గుప్పించారు. బాధితులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగేదే లేదని స్పష్టం చేశారు.



Edited, Printed,Published and Owned by **V. Madhusudan chary** , Lake view krishna residency.Flat no 102.Road no 4 Jaya nagarNear Ganesh Mandapam Kukatpally Telangana 500072, Printed at NALIVELLI EXPRESS, PUBLISHED FROM HNo1-1A9T-10,Main road, pattikonda kurnool, Andhrapradesh 518380, Cell.No 9966555449